
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం


e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 18 అక్టోబర్ 2022 మంగళవారం – అమరావతి | సంపుటి : 1 | సంచిక : 241


సెటిల్మెంట్లు, భూదందాలు, అసాంఘిక కార్యకలాపాలే పెట్టుబడి...

# కోట్లకు పడగలెత్తిన పొలిటికల్ బ్రోకర్ వల్లభనేని వంశీ!



- ఎయిర్ పోర్టు భూములనూ తవ్వేసిన ఘనుడు
- బ్రహ్మలింగం చెరువు తవ్వకాలపై హైకోర్టు చీవాట్లు
- పోలవరం కాల్వగట్లను వదలని అక్రమార్కుడు
- భూకబ్జాల నుంచి క్యాసినోల దాకా...
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వంశీ అరాచకాలు

4,5



6

## జగన్ ఘనత జాతీయస్థాయికి చేరింది!

- రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై చంద్రబాబు సెటైర్
- కేంద్ర మంత్రి ట్వీట్‌ను రీట్వీట్ చేసిన అధినేత



6

నేడు కడపజిల్లాలో...

## యువకెరటం లోకేష్ పర్యటన

- పాల్గొన వద్దంటూ నేతలకు పోలీసుల నోటీసులు
- తాడేపల్లి పిల్లి భయపడిందని లోకేష్ ట్వీట్



8

రైతు భక్షక కేంద్రాలుగా మారిన

## రైతు భరోసా కేంద్రాలు

- 'సాక్షి' సంపాదన కోసమే తప్పుడు ప్రకటనలు
- తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



## అమరావతి రైతులకు గోదావరి బ్రిడ్జిపై అపూర్వ స్వాగతం

- మేళ, తాళాలతో ఎదురేగి రాజమండ్రి వాసుల సంఘీభావం
- అడ్డంకులు సృష్టించేందుకు వైసిపి పేటిఎం బ్యాచ్ యత్నం

10



# మహాపురుషుడి మైలురాళ్లు



## ఆర్థిక క్రమశిక్షణ

ఆర్థిక రంగానికి గుదిబండలుగా
మారిన 100కు పైగా ఉన్న
కార్పోరేషన్లను కుదించి
ప్రజాధనాన్ని ఆదా చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## అదనపు తరగతి గదులు

వసతులు లేక చెట్ల కింద
పాఠాలకు స్వస్థి పలికి
సౌకర్యవంతమైన 68,145
తరగతి గదులు నిర్మించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



నా తెలుగుజాతిని
కించపరచే ఏ విధానాన్ని
నేను సహించను.
జాతి గౌరవం నిలపటానికి
నా ప్రాణాన్నైనా బలిస్తాను
#100YearsOfNTR #NTRLivesOn




మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హాసనాపురం
హామీ : ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటా
116
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
మూడున్నరేళ్లలో 22 మంది
మైనారిటీల హత్య,
వేలాదిమందిపై దాడులు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

## సెటిల్మెంట్లు, భూదందాలు, అసాంఘిక కార్యకలాపాలే పెట్టుబడి...

# కోట్లకు పడగలెత్తిన పొలిటికల్ బ్రోకర్ వల్లభనేని వంశీ!

- ఎయిర్ పోర్టు భూములనూ తవ్వేసిన ఘనుడు
- బ్రహ్మలింగం చెరువు తవ్వకాలపై హైకోర్టు చీవాట్లు
- పోలవరం కాల్వగట్లను వదలని అక్రమార్కుడు
- భూకబ్జాల నుంచి క్యాసినోల దాకా...
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వంశీ అరాచకాలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విజయవాడ)

ఒక సాధారణ ప్రభుత్వ టీచర్ కుమారుడు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యే కావడం ఎప్పుడో సినిమాల్లో చూశాం. అక్రమమైనింగ్, ల్యాండ్ సెటిల్మెంట్, క్యాసినో వంటి అసాంఘిక కార్యకలాపాలే పెట్టుబడిగా వందలకోట్లకు పడగలెత్తిన కృష్ణాజిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కథ సినిమా స్టోరీని మించిపోయింది. ఎమ్మెల్యే అయ్యాక సినిమా డైరెక్టర్ల ఊహలకు అందని రీతిలో ఓఎమ్మెల్యే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతి పర్వాన్ని యథేచ్ఛగా సాగించారు. ఎన్టీఆర్, ఎఎన్నార్ వంటి మహనీయులు పుట్టిన తులసీవనంలాంటి కృష్ణా జిల్లాలో పుట్టిన ఓ గంజాయి మొక్క రాజకీయాలకే కళంకంగా మారింది. సొంత పార్టీ నేతలు ఆ ఎమ్మెల్యే అరాచకపర్వం గురించి నెత్తినోరు మొత్తుకుంటున్నా వినకుండా తమ కలెక్షన్ల టార్గెట్ రీచ్ కావాలంటే అటువంటి వాడే కావాలంటూ ముఖ్యమంత్రి జగన్ చేరదీసిన ఆ పెంపుడు కుక్క పేరు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ. అక్రమమార్జనకోసం ఎయిర్ పోర్టు మట్టి నుంచి పోలవరం కాల్వల దాకా, క్యాసినోల నుంచి క్యాబరే డాన్సుల దాకా దేనిని వదలని అనకొండలా మారిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని ఘన చరిత్ర మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

### ఉభయ తెలుగురాష్ట్రాల్లో సెటిల్ మెంట్ కింగ్!

వంశీ సెటిల్మెంట్ల దందా రాష్ట్ర సరిహద్దులను సైతం దాటిపోయింది. కృష్ణాజిల్లాలోనే గాక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏ ఆస్తి సెటిల్ మెంట్ కు వచ్చినా వెంటనే వల్లభనేని గ్యారేజికి చేరుతుంది. వివాదాస్పదమైన భూముల గొడవల్లోకి దూరి సెటిల్మెంట్ కోట్లు దండుకోవడం వంశీకి వెన్నతో పెట్టిన విద్య. గన్నవరం నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఏ అభివృద్ధి పని చేయాలన్నా ముందుగా ఎమ్మెల్యేకు సూట్కేసులు అందాల్సిందే. ప్రజా ప్రతినిధి అర్థమే మార్చేసిన వంశీ దోపిడీనే పరమావధిగా వ్యవహరిస్తున్నారు.

### మండలానికో సబ్ బ్రోకర్ ద్వారా కలెక్షన్లు

ఉభయ తెలుగురాష్ట్రాల్లో కొందరు ప్రముఖ రాజకీయ నేతల అసాంఘిక కార్యకలాపాలకు పవర్ బ్రోకర్ గా ఉన్న వల్లభనేని వంశీ తన పరిధిలోని నాలుగు మండలాల్లో నలుగురు సబ్ బ్రోకర్లను నియమించుకున్నాడు. విజయవాడ రూరల్ మండలంలో కొమ్మా కోటేశ్వరరావు, గన్నవరంలో అనగాని రవి, ఉంగుటూరులో తేలప్రోలు రాము (క్యాసినో నిర్వహణలో కీలకవ్యక్తి), బాపులపాడులో చలమలశెట్టి రామాంజనేయులు అనే వ్యక్తుల ద్వారా వంశీ తమ అక్రమ దందాలను కొనసాగిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలాల్లో అనధికార భవనాల



సమాచారాన్ని సేకరించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చి, సంబంధిత భవన యజమానుల నుంచి దందాలు వసూలు చేయడంలో కొమ్మా కోటేశ్వరరావు సిద్ధహస్తుడు. పోలవరం కాల్వలు, కొండలు, చెరువుల్లో అక్రమమైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు కాట్రశేషు, వరుసుమిల్లి రంగా అనే మరో ఇద్దరు బ్రోకర్ల నియమించుకున్నారు.

### ఆయనను ప్రసన్నం చేసుకుంటేనే సాఫీగా వ్యాపారం

గన్నవరం నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు,వ్యాపారస్తులు, భూయజమానుల మధ్య పరిష్కారానికి వంశీ ఒక ప్రత్యేకమైన నెట్వర్క్నే మెయింటెయిన్ చేస్తున్నారు. బార్లు, విద్యా సంస్థల అధినేతలు, పారిశ్రామికవేత్తలు వంశీని ప్రసన్నం చేసుకున్న తర్వాతే పనులు మొదలుపెట్టాలి. లేకుండా పనులు ఆగిపోవడం, దుకాణాలు బంద్ కావడం ఇక్కడ కామన్. ప్రసాదంపాడులో నూతనంగా ఏర్పాటుచేద్దామనుకున్న ఓ బార్ యాజమాన్యాన్ని జె ట్యాక్స్ కోసం బెదిరించి లొంగకపోవడంతో ఆ బార్ పార్టనర్ల మధ్య చిచ్చుపెట్టి చివరకు తమదారికి తెచ్చుకొని సెటిల్ చేశారు.

### బ్రహ్మలింగం చెరువును మింగిన ఘనుడు

శతాబ్దాల చరిత్ర కలిగిన గన్నవరం బ్రహ్మలింగం చెరువులో యథేచ్ఛగా అక్రమమైనింగ్ చేసి వందల కోట్ల రూపాయల మట్టిని తరలించారు. బ్రహ్మలింగం చెరువు అక్రమ మైనింగ్పై ఏపీ హైకోర్టు సైతం ఇటీవల ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్రమ మైనింగ్ కోసం దేవాలయాన్ని, దేవుడి విగ్రహాన్ని తరలిస్తుంటే మీరేం చేస్తున్నారు? అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించింది. అక్రమ మైనింగ్ నిలిపివేయాలని, కాదని కొనసాగిస్తే కోర్టు ధిక్కరణ పిటీషన్ వేయాలని హైకోర్టు అధికారులను ఆదేశించింది.

### వి-ట్యాక్స్ కోసం కాంట్రాక్టర్లకు బెదిరింపులు

గన్నవరం పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలన్నా ముందుగా వి.ట్యాక్స్(వంశీ ట్యాక్స్) చెల్లించాల్సి ఉంటుంది. లేకుంటే అదిఎంత పెద్దదైనా అంగుళం కూడా ముందుకుసాగదు. సాధారణంగా ఇటువంటి వ్యవహారాలకు రాయలసీమ వైసిపి నేతలు పెట్టింది పేరు. గన్నవరంలో వంశీ రాయలసీమ ఫ్యాక్షనిస్టులను మించిపోయారు. జాతీయరహదారిపై హనుమాన్ జంక్షన్ వద్ద ఫ్లైవోవ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ వి.ట్యాక్స్ చెల్లించడంలో జాప్యం చేశారనే ఉద్దేశంతో పనులు జరగకుండా అడ్డుపడ్డాడు. చివరకు సూట్కేసులుకు ముట్టిన తర్వాత సంబంధిత పనులు ముందుకు సాగలేదు. చినఅవుటుపల్లి, గొల్లపూడి ఔటర్ రింగ్రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ను కూడా డబ్బుల కోసం బెదిరించారు. నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిపై పనులు కట్టబెట్టి భారీ ఎత్తున కమీషన్లు దండుకున్నారు. కాలువ నిర్వహణ పనులను అనుచరులకు అప్పగించి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. నాసిరకం పనులతో రైతు ప్రయోజనాలు దెబ్బతీశారు.

### బ్యాంకులను కూడా వంశీమార్కు టోకరా!

వివాదాస్పద భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టి కోట్ల రూపాయలు రుణాలు తీసుకున్నారు. వివాదాస్పద భూముల్లో బినామీలను అడ్డుపెట్టుకుని హైదరాబాద్, విజయవాడలోని బ్యాంకుల్లో రూ.230 కోట్లకు పైగా రుణాలను పొందాడు. తప్పుడు పత్రాలతో లోన్లు ఇచ్చిన బ్యాంకర్లు ఇతని బాగోతాలు తెలిసి ఆందోళనకు గురవుతున్నారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

## మల్లవల్లి గ్రావెల్పై మాఫియా పడగ

హనుమాన్జంక్షన్, న్యూస్టుడే

జిల్లాలోని బాపులపాడు మండలం మల్లవల్లిపై గ్రావెల్ మాఫియా కన్ను పడింది. ఏపీఐఐసీకి కేటాయించకముందు సర్వే సంఖ్య 11లో ఉన్న ప్రభుత్వ భూమిని ఇష్టానుసారం తవ్వడం ఆనవాయితీగా ఉండేది. తాజాగా దీనికి సరిహద్దున ఉన్న పట్టా భూమిలో గత కొన్ని రోజులుగా యథేచ్ఛగా అనధికార తవ్వకాలు కొనసాగుతున్నాయి. జిల్లాకు చెందిన ఉన్నతాధికారుల పేర్లు చెప్పి మరీ గ్రావెల్ తరలిస్తుండటంతో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. పారిశ్రామికవాడలో నిర్మిస్తున్న పలు పరిశ్రమలకు చెందిన స్థలాలు మెరక వేసేందుకు వీలుగా ఇక్కడ కొందరు పాగా వేసినట్లు ప్రచారం జరుగుతోంది.

- మల్లవల్లి, రేమల్లెలో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అధికంగా ఉన్నాయి. నీటి లభ్యత నామమాత్రంగా ఉన్న వీటిలో అరకొర



మట్టి తవ్వుతున్న పొక్లెయిన్

సెటిల్మెంట్లు, భూదందాలు, అసాంఘి కార్యకలాపాలే పెట్టుబడి...

# కోట్లకు పడగలెత్తిన పొలిటికల్ బ్రోకర్ వల్లభనేని వంశీ!




## యధేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

గన్నవరం నియోజకవర్గంలోఅక్రమమైనింగ్ కోసం ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు, వాగులు, వంకలు.. చివరకు పోలవరం కాల్వగట్లతో సహా దేనిని కూడా ఎమ్మెల్యే వంశీ వదల్లేదు. అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తూ వందలకోట్ల రూపాయలను పోగేసుకుంటున్నారు .బాపులపాడు మండలం, మల్ల వల్లిలో 100 ఎకరాల్లో, గన్నవరం మండలం, సూరంపల్లి, కొండపాడులో 100ఎకరాల్లో, ముస్తాబాద్‌లో 80 ఎకరాల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు సాగించారు. రేయింబవళ్లు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తూ రెండేళ్లలోరూ.300కోట్లకు పైగా సంపాదించారు.

## చెరువులనూ వదల్లేదు..

కొండపావులూరులోని సర్వే నెంబర్ 44/1లో 23. 26 ఎకరాల చెరువును అక్రమార్కులు అడ్డగోలు గా తవ్వేస్తున్నారు. ఈ చెరువు విస్తీర్ణం మొత్తం 50.30 ఎకరాలు. ఇందులో పోలవరం కాల్వకు పోను ప్రస్తుతం 23.26 ఎకరాలు మిగిలి ఉంది. ఈ భూముల్లో చెరువు చాలావరకు ఎండిపోయింది. ఎండిన ప్రాంతంలో రాత్రివేళల్లో ఎక్స్‌కవేటర్లతో ఎర్రమట్టిని తవ్వేస్తున్నారు. ప్రస్తుతం చెరువులో నీరున్న ప్రాంతం ఎకరం కూడా లేదు. మిగిలిన భాగం అంతా దాదాపు తవ్వేశారు. ఈ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి, మట్టిని తవ్వేస్తున్నారు. చెరువును ఆనుకుని ఉన్న మొదటి వరుసలో సుమారు ఐదు అడుగుల లోతు తవ్వారు. దీనిని అనుకుని చెట్ల వెనుక ఉన్న ప్రాంతంలో రెండు ప్యాకేజీ బిట్లను దాదాపు ఎనిమిది నుంచి పది అడుగుల లోతున తవ్వేస్తున్నారు. ఈ చెరువును ఆనుకుని ఉన్న మామిడి తోటల్లోనే ఎక్స్‌క వేటర్లను దాచి ఉంచుతున్నారు. విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగినా అక్రమ మైనింగ్ మాత్రం ఆగటం లేదు. ఈగ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 33,34ల్లోని అసైన్డ్ భూముల్లో కూడా అనుమతులు లేకుండానే మట్టిని తవ్వేస్తున్నారు. ఈఅసైన్డ్ భూములు సర్వే నెంబర్ ఆరు పరిధిలోని కొండ భూములకు దగ్గర్లో ఉంటాయి. ఇవన్నీ సమతలంగా ఉన్న మంచి ఎర్రమట్టి భూములు. ఈ భూముల్లో రాత్రికి రాత్రి భారీ యంత్రాల సాయంతో తాటిచెట్లు లోతున తవ్వేశారు. మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. దానిని తొలగిస్తే.. తమ అక్రమ వ్యవహారం బయట పడుతుందనే భయంతో ఆ స్తంభం వరకు వదిలేసి, మిగిలిన మట్టిని లోతుకంటా తవ్వేశారు. విజిలెన్స్ అధికారులు మంగళవారం కొన్ని ఎక్స్‌కవేటర్లను సీజ్‌చేశారు. అయినా తవ్వకాలు ఆగలేదు. అర్ధరాత్రి నుంచి యథావిధిగా అక్రమ తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. దీని పక్కనే ఉన్న సర్వే నెంబర్-6లో గతంలో క్వారీ భూములను సాగు చేసుకోవటానికి ఆర్మీలో పని చేసిన వారికి పట్టాలు ఇచ్చారు. వారిలో కొందరు కొద్ది కాలం క్రితం ఆ భూములను విక్రయిం ారు. ఇలా పొందిన భూములను ఐదు సంవత్సరాల తర్వాత మరొకరికి అమ్ముకునే హక్కు ఆర్మీకి చెందిన వారికి ఉంటుంది. కానీ అది వ్యవసాయ పద్ధతిలోనే ఉండాలి. అలా కాకుండా.. మైనింగ్ తవ్వకాలు జర పాలనుకుంటే సంబంధిత శాఖ అనుమతులు తప్పని సరి. కానీ అనుమతులు లేకుండానే అడ్డగోలుగా లోతుకంటా తవ్వేశారు.

## పేదల ఇళ్లస్థలాలను వదలని రాబందు!

జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని సైతం తన అక్రమార్జనకు మార్గంగా మలుచుకున్నారు వల్లభనేని వంశీ. పోరంబోకు, లోతట్టు ప్రాంతాల్లోని భూములను అతితక్కువ ధరకు అనుచరులతో కొనుగోలు చేయించి నాలుగైదు రెట్లకు ప్రభుత్వానికి అంటగట్టి సుమారురూ.170 కోట్ల మేర ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. ఎకరా రూ.10లక్షలు కూడా విలువచేయని భూమిని రూ.50లక్షలు చొప్పున ప్రభుత్వంతో కొనుగోలు చేయించి పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడ్డారు. ఈ దందా ఇంతటితో ముగియలేదు. ఆ పనికిమాలిన స్థలాల లెవలింగ్‌కోసం ఎకరానికి రూ.10లక్షలు చొప్పున వ్యయంచేయడానికి తమ బినామీలకుచెందిన క్వారీలను నుంచి వేలాదిలారీల గ్రావెల్ తవ్వకాలు నిర్వహించి కోట్ల రూపాయలు గడించారు.

## ఆయన కన్నుపడితే కబ్జానే!

నియోజకవర్గంలో విలువైన భూములను కబ్జా చేయడం, ఎవరైనా అడ్డుపడితే ఎమ్మెల్యే కార్యాలయానికి తీసుకువెళ్లి చితకబాదడం నిత్యకృత్యమయ్యాయి. ఎమ్మెల్యే అనుచరుల కన్నుపే భూమ్మీద అయినా పడిందంటే రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించి, అసలు యజమానిని ఖాళీ చేయించి అక్కడే టెంట్ వేయడం, అడ్డుకున్న వారిపై దాడికి దిగడం ఇక్కడ సర్వసాధారణం. ఇష్టానుసారంగా అనధికారికంగా లేఅవుట్లు వేయడం, రాత్రికి రాత్రే లీజు పత్రాలు సృష్టించడానికి ప్రత్యేక బృందాన్ని నడిపిస్తున్నాడు. గన్నవరం విమానాశ్రయానికి సమీపంలో జ్యూయల్ కంట్రీ అపార్ట్ మెంట్ కోసం దళితుల ఇళ్లను సైతం ఖాళీ చేయించి రోడ్డు వేయించారు. ఇందులో పెద్ద మొత్తంలో చేతులు మారాయి. గన్నవరం మండలం సఫారీగూడెంలో 4 ఎకరాలు, కేసరపల్లిలో 15 ఎకరాలు, సూరంపల్లిలో 23 ఎకరాలు, గన్నవరంలో 40 ఎకరాలు... ఇలా నియోజకవర్గం మొత్తం మీద 1000 ఎకరాల భూమి ఎమ్మెల్యేలు చేతుల్లో ఉంది.

## తెలంగాణా భూదందాల్లోనూ వంశీపాత్ర!

కేవలం ఆంధ్రప్రదేశ్ లోనేగాక తెలంగాణా భూదందాల్లో సైతం వంశీ పాత్ర కీలకంగా ఉంది. ఈయన దందాల బాధితులు కక్షగట్టడంతో ఏక్షణాన ఏం జరుగుతుందోనని తనకు రక్షణగా ఓ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటుచేసుకున్నారు వల్లభనేని వంశీ. తెలంగాణలోని మియాపూర్ భూములు, అక్రమ లావాదేవీల్లో వంశీ తలదూర్చారు. మంచిర్యాల జిల్లాలో 207 ఎకరాల అసైన్డ్ భూముల అక్రమ పట్టాల వ్యవహారంలో ఈయన పాత్ర కీలకంగా ఉంది. బిల్లుల చెల్లింపుల్లో కమీషన్లు, పోస్టింగుల్లో వసూళ్లు భూముల సెటిల్‌మెంట్లు... ఇలా చెప్పుకుంటే పోతే వంశీ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు.


## క్యాసినో నిర్వహణతో జిల్లాపరువు గంగలో!

అక్రమ సంపాదనకోసం వంశీ ఎంతకైనా తెగిస్తారన్నది ఉభయరాష్ట్రాల్లో పెట్టింది పేరు. అందులో భాగంగానే ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా తన ప్రాణమిత్రుడు కొడాలి నానితో కలసి గుడివాడలో మూడురోజులపాటు నిషేధిత క్యాసినో, క్యాబరేల నిర్వహణకు తెగబడ్డాడు వల్లభనేని వంశీ. గుడివాడలో మూడురోజులపాటు నిర్వహిం చిన క్యాసినోలో ఎంట్రీ టికెట్ ద్వారానే 200 కోట్లు చేతులు మారాయి. హైదరాబాద్‌కు చెందిన తన స్నేహితుడు చీకోటి ప్రవీణ్‌తో కలిసి మన దేశంలోనే కాక నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్‌లలోనూ 'బిగ్ డాడీ' పేరుతో క్యాసినోలను నడిపారు. ప్రవీణ్‌తో కలిసి కొడాలి నాని, వల్లభనేని వంశీ అనేక సార్లు నేపాల్ వెళ్లారు. ఇక్కడ కొందరు వైసిపి నేతలు సంపాదించిన పాపపు సొమ్మును నేపాల్ తరలించి అక్కడ తెల్లధనంగా మార్చి తిరిగి మన దేశానికి తేవడంలో వంశీ మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారు. చీకోటి ప్రవీణ్ బృందం నేపాల్‌లో నిర్వహించే మనీ లాండరింగ్ వంటి చీకటివ్యాపారాల్లో వల్లభనేని వంశీ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

అక్రమ కార్యకలాపాలే పెట్టుబడిగా వందలకోట్లకు పడగలెత్తిన వల్లభనేని వంశీ తమ వ్యవహారాలు బయటకొస్తాయని భావించినప్పుడు ప్రతిపక్షనేతలపై ఎదురుదాడికి దిగి వ్యవహారాన్ని డైవర్ట్ చేయడం నిత్యకృత్యంగా మారింది. మహనీయులు పుట్టినగడ్డలో ఇటువంటి చీడపురుగులు పుట్టి యావత్ రాజకీయాలను భ్రష్టుపట్టిస్తూ కృష్ణాజిల్లాకే తలవంపులు తెస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమంగా ప్రజలే ప్రభువులు. చట్టంలో లొసుగులను, అధికారాన్ని అడ్డు పెట్టుకొని సమాజంలో పెద్దమనుషులుగా చెలామణీ అవుతున్న ఇటువంటి నేరప్రవృత్తిగల నేతలకు బుద్ధి చెప్పాల్సింది చైతన్యవంతులైన ప్రజలే.

# జగన్ ఘనత జాతీయస్థాయికి చేరింది!

- రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై చంద్రబాబు సెటైర్
- కేంద్ర మంత్రి ట్వీట్‌ను రీట్వీట్ చేసిన అధినేత



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 17: రాష్ట్రం లో రోడ్ల దుస్థితిపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సాధించిన ఘనత జాతీయస్థాయి పెద్దల దృష్టికి చేరిందని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు చుర కలంటించారు. అనకాపల్లి లో దారుణ రోడ్లపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల, విదేశీ వ్యవహారాల సహా య మంత్రి మురళీధరన్ ట్వీట్‌ను చంద్రబాబునాయ డు రీట్వీట్ చేశారు. వైఎస్ జగన్ పాలనను కేంద్ర మంత్రులు సైతం గుర్తించారని వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పాలసీలు చూసో... సాధించిన మంచి ఫలితాలు చూసో కాదు... నరకం చూపుతున్న రోడ్లను చూసి అని అన్నారు. కేంద్ర మం త్రులు సైతం రాష్ట్రరోడ్ల దుస్థితిపై మాట్లాడడం ముఖ్య మంత్రికి సిగ్గనిపించడంలేదా అని తీవ్రంగా ధ్వజమె త్తారు. రోడ్ల మరమ్మతులపై సిఎం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ... ప్రజలు రోడ్డు దాటలేక పోతు న్నారని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ఈనెల 19న పల్నాడు జిల్లాలో చంద్రబాబు పర్యటన

చిలకలూరిపేట(చైతన్యరథం), అక్టోబర్ 17: భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని పరామ ర్శించడానికి ఈనెల 19వ తేదీన టిడిపి అధినేత చం ద్రబాబునాయుడు పల్నాడు జిల్లాలో పర్యటించనున్నా రు. గత 20 రోజులుగా భారీ వర్షాలతో తీవ్రంగా నష్ట పోయిన రైతాంగాన్ని పరామర్శించి వారిని భరోసా కల్పించడానికి అధినేత పర్యటిస్తున్నట్లు చెప్పారు. చిల కలూరిపేట నియోజకవర్గంతో పాటు నరసరావుపేట, గురజాల నియోజకవర్గాలలో చంద్రబాబు గారు పర్య టించనున్నారు.

చిలకలూరిపేట నియోజకవర్గంలో తిమ్మాపురం హైవేపక్కన పెట్రోల్ బంక్ నుండి చంద్ర బాబు గారి పర్యటన మొదలై నాదెండ్ల మండలం మీదుగా సాతు లూరు గ్రామం వరకు సాగుతుంది. నాదెండ్ల గ్రామం లో చంద్రబాబు రైతులనుద్దేశించి ప్రసంగించనున్నా రు. అక్కడి నుండి నరసరావుపేట,గురజాల నియోజక వర్గాలలో చంద్రబాబుగారి పర్యటన కొనసాగుతుంద ని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## అమెరికాలో గుంటూరు యువకుడు దుర్మరణం

- ట్రెక్కింగ్ చేస్తుండగా కాలుజారి ప్రమాదం
- మృతుడు శ్రీనాథ్ టిడిపి నేత సుఖవాసి అల్లుడు

అట్లాంటా (చైతన్యరథం), అక్టోబర్ 17: అమెరికా లో ఆట్లాంటాలో విషాదం చోటుచేసుకుంది. ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన గంగూరి శ్రీనాథ్ అమెరికాలో ఉంటున్నాడు. అట్లాంటాలో శ్రీనాథ్ ట్రెక్కింగ్ చేస్తుండగా కాలుజారి కిందపడి పోవడంతో దుర్మరణం పాలయ్యాడు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాస్ అల్లుడు శ్రీనాథ్. ట్రెక్కిం గ్ చేస్తుండగా లోయలో పడిపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. గంగూరి శ్రీనాథ్ మృతిపట్ల ఎన్ఆర్ఐ టిడిపి యుఎస్ఎ కోఆర్డినేటర్ కోమటి జయరాం, తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, కొల్లా అశోక్, మేదరమెట్ల మల్లిక్ తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. శ్రీనాథ్ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఇదిలావుండగా శ్రీనాథ్ మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించేందుకు ఎన్ ఆర్ఐ టిడిపి తమవంతు సహకారాన్ని అందిస్తోంది.







## నేడు కడపజిల్లాలో... యువకెరటం లోకేష్ పర్యటన

**పాల్గొన వద్దంటూ నేతలకు పోలీసుల నోటీసులు**

**తాడేపల్లి పిల్లి భయపడిందని లోకేష్ ట్వీట్**

కడప (చైతన్యరథం), అక్టోబర్ 17: టిడిపి యువకెరటం, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ మంగళవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల జగన్ సర్కారు అక్రమ కేసులు అరెస్టయి కడప సెంట్రల్ జైల్లో ఉన్న పొద్దుటూరు టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డిని లోకేష్ పరామర్శించనున్నారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కడప కేంద్ర కారాగారానికి లోకేష్ చేరుకుంటారు. పరామర్శ తర్వాత అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన బయలుదేరి ఒంటిగంటకు ప్రొద్దుటూరు చేరుకుంటారు. ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీ లోని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇంటికి చేరుకొని అక్కడ ప్రవీణ్ కుటుంబ సభ్యులను లోకేష్ పరామర్శించనున్నారు. నారా లోకేష్ పర్యటనతో కడపలో అప్పుడే పోలీసు ఆంక్షలు మొదలయ్యాయి. లోకేష్ పర్యటనలో ఎవరూ పాల్గొనకూడదంటూ పోలీసులు జిల్లా నేతలకు నోటీసులు ఇచ్చారు. నియోజకవర్గ, మండల, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులకు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. లోకేశ్ పర్యటనలో పాల్గొని తీరతామని టీడీపీ నేతలు చెబుతున్నారు. జిల్లా టీడీపీ నేతలకు నోటీసులు ఇవ్వడంపై నారా లోకేశ్ ట్విట్టర్ లో స్పందిస్తూ ప్యాలెస్ పిల్లి భయపడిందని ఎద్దేవా చేశారు.

## కడపలో లోకేష్ పర్యటిస్తే జగన్‌రెడ్డికి భయమెందుకు?

**టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**

కడప, అక్టోబరు 17: తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కడపలో పర్య టిస్తే జగన్‌రెడ్డికి భయమెందుకు అని టీడీపీ ఎమ్మె ల్సీ బీటెక్ రవి ప్రశ్నించారు. వేల మంది పోలీ సులతో ఆయన పర్యటన అడ్డుకోవడానికి ప్రయ త్నాలు చేస్తున్నట్లు సోమవారం ఆయన ట్విటర్ లో తెలిపారు.లోకేష్ పర్యటనలో ఎవరూ పాల్గొన కూడదంటూ పోలీసులుఇస్తున్న నోటీసులు చూస్తు ంటే జగన్ శిబిరాన్ని ఓటమి భయం వెంటాడుతు న్నట్లు కనిపిస్తుందని పేర్కొన్నారు. పైగా అన్ని పార్టీలు కలిసి రండి అంటూ వైసీపీ నేతల బిల్డప్ మాటలు మరీ కామెడీగా ఉన్నాయన్నారు.

# రైతు ఆత్మహత్యలు వైఎస్ కుటుంబ పేటెంట్

- జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసిన వైఎస్ కుటుంబం
- ఆత్మహత్యల్ని కప్పిపుచ్చడానికే చంద్రబాబుపై దుష్ప్రచారం
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర



అమరావతి, అక్టోబరు 17(చైతన్యరథం): రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు వైఎస్ కుటుంబమే పేటెంట్‌ను కలిగి ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. రాష్ట్రంలో రోజూ జరుగుతున్న రైతు ఆత్మహత్య ఘటనల్ని కప్పిపుచ్చుకునేందుకే రైతు భరోసా కార్యక్రమంలో చంద్రబాబుపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. రైతు ఆత్మహత్యలు వైఎస్ కుటుంబ పేటెంట్ అన్న సంగతి గుర్తించాలన్నారు. ఆనాడు వైఎస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 వేల మంది రైతులు ఆత్మహత్యలకు చేసుకున్నట్లు తెలిపారు. నేడు కుమారుడు జగన్ రెడ్డి పాలనలో ఇప్పటికే 3వేల మంది అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ హయాంలో జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారని ధ్వజమెత్తారు. వైఎస్ కుటుంబ పాలనలోనే పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతుల్ని క్రాప్ హాలిడే పాలు చేశారని మండిపడ్డారు. నేడు మోటార్లకు మీటర్లు పెడుతూ జగన్ రెడ్డి రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజుకు సగటున ఇద్దరు నుంచి ముగ్గురు రైతులు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం జగన్‌రెడ్డి పాలనలో వరుసగా రెండు ఏడాదుల్లో దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో ఏపీ 3 వస్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో నిలిచిందని వివరించారు. గత మూడున్నరేళ్లలో రాష్ట్రంలో ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో వివరాలు బహిర్గతం చేసే దమ్ము జగన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. 2020తో పోల్చితే 2021లో 19 శాతం రైతు ఆత్మహత్యలు పెరిగినట్లు తెలిపారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లోనూ ఏపీ ప్రథమ స్థానంలో ఉందన్న విషయాన్ని జగన్ రెడ్డి గ్రహించాలని హితవుపలికారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం కాగితాలకే పరిమితమైందన్నారు.నాడు సుభిక్షంలో ఉన్న రైతాంగాన్ని నేడు దుర్భిక్షంలోకి నెట్టారని దుయ్యబట్టారు.ప్రజలను తప్పుదారి పట్టించడాన్ని ఇప్పటికైనా మానుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర హితబోధ చేశారు.

# ఎన్టీఆర్ కుటుంబం పేరెత్తే అర్హత వల్లభనేని వంశీకి లేదు

## టీడీపీకి వెన్నుపోటు పొడిచి నీతి సూక్తులా? • టీడీపీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు



అమరావతి, అక్టోబరు 17(చైతన్యరథం): ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గాల్లో దీపంలా మారాడని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. తడిగుడ్డతో గొంతులు కోయడంలో సిద్ధహస్తుడని సోమవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. టీడీపీకి వెన్నుపోటు పొడిచిన వంశీకి ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల పేరు ఎత్తే నైతిక అర్హత లేదన్నారు. వంశీకి రాజకీయ భిక్షపెట్టిన పార్టీని స్వార్థ ప్రయోజనాల కోసం మోసం చేశాడన్నారు. ఇటువంటి వ్యక్తి నీతి సూక్తులు మాట్లాడటం హాస్యాస్పదంగా పేర్కొన్నారు.ఎన్టీఆర్ అంటే అభిమానం ఉంటే యూనివర్సిటీ పేరు మార్పుపై నోరెత్తలేని దుస్థితిలో వంశీ బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. అటూ,ఇటూ కాకుండా రాజకీయ వ్యాఖ్య లు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాజకీయ విలువలను దిగజారుస్తున్న వల్లభనేని వంశీ రాజకీయ సన్యాసం చేస్తే కనీస గౌరవం దక్కుతుందని హితబోధ చేశారు. పరిటాల రవి పంచన బతికి, ఆ కుటుంబాన్ని విమర్శించే వంశీని వెన్నుపోటుదారుడు కంటే మరే దైనా పెద్ద పదంతో పోల్చాల్సాలన్నారు. వ్యవసాయం అంటే కనీస అవగాహన లేని వంశీ, అమరావతి రైతుల పాదయాత్రలో పెట్టుబడిదారులున్నారంటూ సిగ్గుమాలిన వ్యాఖ్యలు చేయడం హేయమని మండి పడ్డారు. మూడు రాజధానులంటూ విశాఖ గర్జన నిర్వ హించిన వారిలో జగన్మోహన్‌రెడ్డి, ధర్మాన ప్రసాద రావు, అవంతి శ్రీనివాస్ వంటి ఇంకెందరో వైసీపీ నాయకులు పెట్టుబడి దారులుగా వంశీకి కనిపించలే దంటే.. ఒక్కసారి కళ్లు పరీక్ష చేయించుకుంటే మంచి దని సలహాఇచ్చారు. వంశీకి వైసీపీలో అభద్రతాభావంతో పెయిడ్ ఇంటర్వ్యూలు ఇస్తూ జగన్ మెప్పు పొందాలని చూస్తున్నాడని విమర్శించారు. వంశీ ఈరోజు ఒక రాజకీయ నాయకుడుగా ఉన్నాడంటే అది టీడీపీ పెట్టిన భిక్ష అని మరువకూడదని మంతెన వెంకట సత్యనారాయణ రాజు గుర్తు చేశారు.

# పేదపిల్లల విద్యాభివృద్ధికి తానా ఫౌండేషన్ కృషి

### పామర్రు ఇన్-చార్జి వర్ల కుమార్ రాజా

పామర్రు (చైతన్యరథం), అక్టోబర్ 17: పేద పిల్లల విద్యాభివృద్ధికి తానా ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్లకుమార్ రాజా అన్నారు. పామర్రు టౌన్ పాల శీతల కేంద్రం ఫంక్షన్ హాల్లో తానా ఫౌండేషన్ కార్యదర్శి వల్లేపల్లి శ్రీకాంత్ తన తండ్రి రామ్మోహన్(రాజా దర్బార్) స్మారకార్థకం 30మంది పేద విద్యార్థులకు రూ.10వేల చొప్పున ఉపకార వేతనాలను పంపిణీ చేశారు, ఇదే స్ఫూర్తితో ప్రవా సాంధ్రులు మరింత మందికి సాయం అందించాలని కుమార్ రాజా కోరారు. శశికాంత్ మాట్లాడుతూ పేదల విద్య, వైద్యానికి తానా ఫౌండేషన్ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం శశికాంత్‌ను ప్రముఖులు దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్నబాబు, కాజా విజయలక్ష్మి, తాతా నారాయణరావు, కుమ్మరి రామారావు, జక్కా శ్రీనివాసరావు, వసంత్ కుమార్, వల్లూరుపల్లి గణేష్, పాముల శ్రీనివాస్, పామర్తి శేఖర్, రామాంజనేయులు, రమేష్, సుబ్రహ్మణ్యం, మురళి తదితరులు పాల్గొన్నారు.



# రైతు భక్షక కేంద్రాలుగా మారిన రైతు భరోసా కేంద్రాలు

- రైతు సంక్షేమం గురించి జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే
- 'సాక్షి' సంపాదన కోసమే తప్పుడు ప్రకటనలు
- తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



అమరావతి, అక్టోబరు 17(చైతన్యరథం): రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయని తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలో తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి జమానాలో రాష్ట్ర రైతాంగం పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. పంటలు వేయాలన్నా, ఉత్పత్తులు అమ్ముకోవాలన్నా, వైసీపీ నేతలు, ఆ పార్టీ కింద పనిచేసే దళారుల దెబ్బకు అన్న దాతలకు నరకం కనిపిస్తోంది.

ఇవేవీ తెలియనట్లుగా ముఖ్య మంత్రి మాత్రం మీడియాలో అబద్ధపు ప్రకటనలిస్తూ అన్నదాతల్ని వంచిస్తున్నాడు. సాక్షి మీడియా పోషణార్థం వైఎస్సార్ రైతుభరోసా పథకాన్ని జగన్‌రెడ్డి తీసుకొచ్చాడు. ఈపథకం కింద రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేస్తున్నట్లు ప్రజలు భావించాలని ఆయన తాప త్రయ పడుతున్నాడు. ఆ క్రమంలోనే నంద్యాల బహిరంగ సభలో అలవోకగా అబద్ధాలు వల్లెవేశాడు. వందల కోట్ల ప్రభుత్వ సొమ్ముతో తన అనుకూల మీడియాలో బూటకపు ప్రకటనలకు తెరతీశాడు. తాను అధికారంలోకి వచ్చాక రూ.లక్షా 33వేల 562 కోట్ల కుపైగా రైతులకు సాయం చేసినట్లు తప్పుడు సమా చారంతో ప్రకటనలిచ్చాడు. కాకాణి గోవర్థన్‌రెడ్డి అంటే సిగ్గులేనివాడు.. ఉచ్చం నీచంలేని వాడు, ఏదిపడితే అది మాట్లాడతాడని ప్రజలకు తెలుసు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవ్యక్తి కూడా సిగ్గులేకుండా ఏదిపడితే అదిచెబితే ఎలా?

### ఇచ్చింది రూ.14 వేలు కోట్లు..
### చెప్పేది రూ.లక్షా 33వేల కోట్లు!

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులకు ఏ రూపంలోచేసిన సాయమైతేనేం మొత్తం రూ. 14వేల కోట్లకు మించదు. ప్రకటనల్లో మాత్రం రూ.లక్షా 33 వేల 562కోట్లని చెబుతున్నారు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో రూ.30 వేల కోట్ల పైచిలుకు రైతులకు అందింది. ఏ కంపెనీకి ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్ము చెల్లించి, వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద రైతు లకు రూ.6,684కోట్లు ఇచ్చాడో జగన్‌రెడ్డి చెప్పాలి. రైతుల సమస్యలకు సర్వరోగ నివారిణి రైతు భరోసా కేంద్రాలని ముఖ్యమంత్రి చెబుతుంటాడు. వాస్తవంలో అవి రైతు భక్షక కేంద్రాలుగా మారాయి. జగన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏనాడైనా స్వయంగా ఏరైతు భరోసా కేంద్రానికైనా వెళ్లి, అక్కడ అన్నదాతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారా? నయా దోపిడీ కేంద్రాలుగా ఆర్‌బీకేలు మారాయి. రైతువద్ద ధాన్యం కొనుగోలు చేసి సొమ్ము చెల్లిస్తే, అది రైతుకి సాయం చేసినట్లా? ఖరీఫ్,రబీ సీజన్‌లలో కొనుగోలు చేశామని చెబుతున్న 60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 10శాతమైనా నేరుగా రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిందా? ద్వారం పూడి చంద్రశేఖర్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డిలు పెద వాలంటీర్ సజ్జల రామకృష్ణారెడ్డి నేతృ త్వంలో, ధాన్యం కొనుగోళ్ల పేరుతో రైతుల్ని ఎంత దారుణంగా దోచుకున్నారో జగన్‌కి తెలియదా? మెట్రిక్ టన్ను ధాన్యం రూ. 19,600లకు కొనాలి. రైతు భరోసా కేంద్రాల ముసుగులో వైసీపీ నేతలు, వారి దళారులు నాణ్యత, తేమ శాతం పేరుతో కోత కోసి రూ. 13 వేలు మాత్రమే చెల్లించారు. రైతు రథం, డ్రిప్ స్ప్రింక్లర్ల పంపిణీ, నాగళ్లు, గొర్రులు, రొటో వేటర్లు, ఇతరత్రా యాంత్రీ కరణ పరికరాలు, విత్తనా లు, ఎరువుల్ని మండల కేంద్రాల్లో టీడీపీ ప్రభుత్వం రైతులకు అందించింది. జగన్‌రెడ్డి జమానాలో కనీసం నాగలికి వేసే బోల్ట్ కూడా ఇవ్వలేదు.

### చంద్రబాబు 7 లక్షల ఎకరాలకు నీరిస్తే..
### జగన్ ఒక్క ఎకరాకి కూడా ఇవ్వలేదు

వ్యవసాయరంగానికి చంద్రబాబు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. రూ. 64 వేల కోట్లతో నిర్మాణం చేపట్టి, ప్రాధాన్యతా క్రమంలో 23 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేశారు. 7లక్షల ఎకరాల భూముల్ని కొత్తగా సాగులోకి తీసుకొచ్చారు. జగన్‌రెడ్డి వచ్చాక ఒక్క ఎకరాకైనా కొత్తగా నీరందించాడా? అర శాతం ఆయకట్టునైనా స్థిరీకరించాడా? చంద్రబాబు రైతురుణ మాఫీలో భాగంగా ఇచ్చిన జీవోలను జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేశాడు. అన్నదాతా సుఖీభవ కింద ప్రతిరైతుకి అందాల్సిన రూ. 15 వేలను నిలిపివేయించాడు. తనపై ఉన్న అవినీతి కేసుల విచారణ నుంచి తప్పించుకోవడానికి జగన్‌రెడ్డి ఏకంగా కేంద్రానికి సాగిలపడి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యాడు.

ఆక్వా రైతులకు టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ జలసిరి పథకంలో భాగంగా లక్షలాది బోర్లు వేయించి,ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించింది. ఎన్టీఆర్ జలసిరి పథకం పేరుని 'వైఎస్సార్ జలకళ'గా మార్చిన జగన్ మోసపురెడ్డి ఎంతో ఆర్భాటంగా రూ. 24వేల కోట్ల నిధులు ఆ పథకానికి కేటాయిస్తున్నట్లు, 10 లక్షల ఎకరాలకు నీరు పారిస్తున్నట్లు అబద్ధాల సాక్షి పత్రిలో ప్రకటనలు వేయించాడు. వైఎస్సార్ జలకళ పథకం ఏమైందో, ఎన్నిఎకరాలకు నీరిచ్చాడో జగన్ చెప్పగలడా? రూ. 3వేల కోట్ల ధరల స్థిరీ కరణ నిధి ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలి. గత 15రోజుల్లో కురిసిన అధిక వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఎక్కడైనా ఒక ఎకరాకు నష్ట పరిహారం ఇచ్చారా? రైతుభరోసా కేంద్రాల్లోని పట్టికల్లో ఉన్న రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సి డీ,పంటల బీమా సొమ్ము అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ ప్రభుత్వం ఈనెలాఖరుకి రైతులకు న్యాయం చేయకుంటే, నవంబరులో తెలుగు రైతువిభాగం జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తున్నామని ముఖ్యమంత్రిని, కాకాణి గోవర్ధన్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం. రైతాంగాన్ని అవమానపరిచేలా జగన్ ప్రభుత్వం తక్షణమే తప్పుడు ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలని మర్రెడ్డి హెచ్చరించారు.

# భూఆక్రమణలపై సమగ్ర విచారణ జరపండి

### కలెక్టర్‌కు పల్లా శ్రీనివాస్ వినతిపత్రం



విశాఖపట్నం (చైతన్యరథం), అక్టోబర్ 17: గాజువాక 65వ వార్డు సర్వే నెంబర్ 86 జరుగుతున్న భూఆక్రమణలపై సమగ్రమైన విచారణ జరిపించాలని విశాఖపట్నం పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు.

సోమవారం 65వ వార్డు తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు రట్టి వాసు, కార్యదర్శి కర్రి కృష్ణ అధ్వర్యంలో గాజువాక 65వ వార్డ్ సర్వే నెంబర్ 86లో నకిలీ పత్రాలతో జరుగుతున్న భూ ఆక్రమణల పైన విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ స్పందనలలో పిర్యాదు చేశారు. మాజీ రౌడీ షీటర్‌దాడ్డి రమణ, మంత్రి మంజుల, లంకడా సత్యవతి, ఈ ముగ్గురు కలసి 86 సర్వే నెంబర్‌లో సుమారు కోటి ఇరవై లక్షల విలువైన ప్రభుత్వ భూములను నకిలీ పత్రాలను సృష్టించి ఆక్రమించారు. ప్రభుత్వ భూములను కాపాడమని ఫిర్యాదు చేసిన వారిపై భూ కబ్జా దారులు తప్పుడు ఫిర్యాదు చేసి వారిపైన అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అక్ర మణలను తొలగించి వీరిపై చర్యలు తీసుకోవాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# వరద బాధితులపై కనికరం చూపండి

- ఒక్కో రూ. 50వేలవరకు నష్టం జరిగింది
- వాస్తవ నష్టపరిహారం అంచనా వేయండి
- మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్ విజ్ఞప్తి
- పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



అనంతపురం (చైతన్యరథం), అక్టోబర్ 17: వరదల సమయంలో కనీసం బాధితులను పట్టించుకునే దిక్కులేదు.. ఇప్పుడు వరద తగ్గింది.. ఇప్పుడైనా వెళ్లి వారు పడుతున్న బాధితులను పెద్ద మనసుతో ఆదుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని పలు కాలనీలను ఇటీవల వరద ముంచెత్తింది. రెండు రోజుల నుంచి వరద తగ్గడంతో ప్రజలు ఇళ్లకు వచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి మానసిక ధైర్యం ఇవ్వడంతో పాటు కనీసం సాయంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేశారు. సుమారు 7 వందల కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, పామోలిన్, గోధుమపిండి, రసం పొడి, ఉప్పు, పచ్చిమిరప, టమోటా, వంకాయలు, ఉల్లిపాయలు లాంటి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి ఇళ్లలో పరిస్థితులు చూసి.. వారికి ఆత్మస్థైర్యం నింపుతూ నిత్యావసరాలు పంపిణీ చేశారు. చాలా చోట్ల ప్రజలు నష్టపోయిన తీరును వివరించారు.

ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఏఇంట చూసినా భారీ నష్టమే కనిపిస్తోందన్నారు. వరదలు తగ్గి రెండు రోజులైనా కనీస చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతి ఇంట్లోను కన్నీరే కనిపిస్తోందన్నారు. ఇలాంటి సమయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి వారికి ధైర్యం చెప్పాలన్నారు. కానీ ఆ చర్యలే కనిపించలేదన్నారు. వరద నష్టం కేవలం 2వేల రూపాయల మాత్రమే ఇచ్చారని ఇది ఏమాత్రం సరిపోదన్నారు. ప్రతి ఇంట్లో కనీసం 30 నుంచి 50వేల వరకు నష్టపోయారన్నారు. ఇలాంటి సమయంలో అధికారులు క్షేత్ర స్థాయికి వచ్చి నష్టాన్ని అంచనా వేయాలన్నారు. కాలువల్లో చెట్లు పెరిగి.. ఎక్కడ చూసినా అడ్డంకి ఏర్పడిందని.. అసలు ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇలాంటి సమయంలో కూడా ప్రజల వద్దకు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు.

**అధికారంలోకి వచ్చాక ప్రొటెక్షన్ వాల్: పరిటాల శ్రీరామ్**

భారీ వర్షాలను, వరదల్ని అంచనా వేయలేక పోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పరిటాల శ్రీరామ్ అన్నారు. కనీసం ముందే అప్రమత్తం చేసి ఉంటే ప్రజలకు ఇంత నష్టం వాటిల్లేది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు వంకలను శుభ్రం చేయడం.. ప్రజలను అప్రమత్తం చేయడం వంటివి చేశామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రొటెక్షన్ వాల్ నిర్మించి... దెబ్బతిన్న రోడ్లు వేసి ఈ కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని శ్రీరామ్ పేర్కొన్నారు.

## నరేంద్రకు ప్రముఖుల పరామర్శ



గుంటూరు (చైతన్యరథం), అక్టోబర్ 17: సిఐడి పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రను పలువురు తెలుగుదేశం పార్టీ ప్రముఖులు సోమవారం పరామర్శించారు.

జగన్‌రెడ్డి అరాచకాలపై పోరాటం కొనసాగించాలని, అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. గుంటూరు అరండల్ పేటలోని నరేంద్ర నివాసంలో పలువురు నేతలు స్వయంగా కలవగా, మరికొందరు నరేంద్రను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, సీనియర్ నేతలు జివి ఆంజనేయులు, యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, జివి రెడ్డి, మహమ్మద్ నజీర్(విశాఖ), కంభం విజయరామిరెడ్డి, కందుకూరి వీరయ్య, దేవినేని చందు, దారునాయక్, గుంటుపల్లి శేషగిరిరావు, నారా జోషి, టిఎన్ టియుసి శ్రీనివాసరావు, బత్తిన వెంకట్రాముడు, కుర్రా అప్పారావు, గుమ్మడి గోపాలకృష్ణ, వట్టికూటి హర్షవర్ధన్, టుబాకో బోర్డు మెంబర్ గుత్తా వాసుబాబు, డాక్టర్ నల్లూరి సుబ్బానాయుడు, పెదకూరపాడు చిన్న, రావెళ్ల వెంకటేశ్వర్లు, కొమిరిపూడి శివ, దియా రామకృష్ణ, ఆళ్ల వెంకటగోపాలకృష్ణ, కుర్రా నరేంద్ర, చెన్నుపాటి శ్రీధర్, ఫతావుల్లా, యార్లగడ్డ సుచిత్ర, సందిరెడ్డి గాయత్రి, కిట్టు, గుంటూరు రైలుపేట సీనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ వ్యవస్థాపకులు పాశం సాంబయ్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు, రవిప్రసాద్ పాడి, రావిపాటి సత్య నారాయణ, భాను, అంజిబాబు, కేతేపల్లి సాంబశివరావు, అడపాబాబు, మండవ వాసు, యుఎస్ నుంచి మన్నవ సుబ్బారావు, గుత్తికొండ ఠాగూర్, సూరపునేని ముఖర్జీ, మేదరమిట్ల మల్లిక్, కొడాలి ప్రసాద్, భాస్కర్ (యుకె), ఉప్పాల సాయి తదితరులు ఉన్నారు.





# అమరావతి రైతులకు గోదావరి బ్రిడ్జిపై అపూర్వ స్వాగతం

- మేళ, తాళాలతో ఎదురేగి రాజమండ్రి వాసుల ఘనస్వాగతం
- అడ్డంకులు సృష్టించేందుకు వైసిపి పేటిఎం బ్యాచ్ యత్నం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అమరావతి నుంచి అరసవల్లి మహాపాదయాత్ర లో భాగంగా 36 రోజున రాజమండ్రిలో ప్రవేశించింది. కొవ్వూరు పరిమిరాధా కల్యాణమండపం నుంచి సోమవారం ఉదయం ప్రారంభమైన పాదయాత్ర గామన్ బ్రిడ్జ్ మీదుగా ఏపీ పేపర్ మిల్లు వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర కొనసాగింది. కోనేరు మురళి ఇంటివద్ద టివి5 చైర్మన్ బిఆర్ నాయుడు, టిడిపి యువనేతలు పరిటాల శ్రీరామ్, వంగవీటి రాధా, గంటి హరీష్‌మాధుర్‌లకు చెందిన వాహనాలను పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. టివి5 చైర్మన్ బిఆర్ నాయుడు ఆటో ఎక్కి కొవ్వూరు గామన్ బ్రిడ్జి చేరుకున్నారు. మైనార్టీ హక్కుల సమితి సభ్యులను బీమడోలు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో మరో మార్గంగుండావారు రైతుల పాదయాత్రకు చేరుకున్నారు. రాజమండ్రి, మల్లయ్యపేట జంక్షన్ వద్ద సుమారు 50మంది వైసీపీ కార్యకర్తలు నల్ల బెలూన్‌లు ప్రదర్శిస్తూ అమరావతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసిపి పేటిఎం బ్యాచ్ ఎంత రెచ్చ గొట్టినా అమరావతి రైతులు సంయమనంతో ముందుకు సాగారు. టిడిపి నేతలు కెఎస్ జవహర్, వనమాడి కొండబాబు అమరావతి రథాన్ని నడిపి సంఘీభావం తెలిపారు.

## ఒకే రాష్ట్రం ఒకే రాజధాని నినాదాలతో హెూరు

ఉదయం నుంచి చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం, ఉత్సాహంతో ముందుకు సాగిన పాదయాత్రకు రాజమండ్రి ప్రజలు అఖండ స్వాగతం పలికారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురు కళాకారుల బృందం స్థానికులను అలరించాయి. టిడిపితో పాటు వివిధ పార్టీల సీనియర్ నాయకులు రైతులతో కలిసి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఉదయం పరిమి కల్యాణమండపం వద్ద ఎమ్మెల్యే నిమ్మల రామనాయడు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్,జిల్లా బిజెపి అధ్యక్షులు పరిమి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు రాజధాని రైతులకు ఘనస్వాగతం పలికారు. అక్కడనుంచి గాయత్రి దియేటర్ సెంటర్‌కు చేరుకన్నారు. ఇక్కడ పెద్ద ఎత్తున ప్రజలు అమరావతి రైతులకి సంఘీభావం తెలిపారు. అనంతరం విజయవిహార్‌సెంటర్‌లో మహిళలు, రైతులు హారతులు పట్టారు. కొవ్వూరు బస్‌స్టాండ్ వద్ద ఇక్కడ పలువర్తక, వాణిజ్య సంఘల వారు అమరావతి రైతులకు మద్దతు పలికారు. అక్కడనుంచి మెరక వీధి వాటర్ ట్యాంక్ సెంటర్‌కు చేరుకున్నారు. ఇక్కడ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర కొవ్వూరు గామన్ బ్రిడ్జ్‌కు చేరుకోగానే వేలాదిగా తరలివచ్చిన మద్దతుదారులు నినాదాలతో హెూరెత్తించారు. ఇక్కడ పరిటాల శ్రీరామ్, వంగవీటి రాధ, గంటి హరీష్ మాధుర్, మద్దిపాటి వెంకట రాజు, ఆదిరెడ్డి శ్రీనివాస్, దేవినేని ఉమా, మాజీమంత్రి కెఎస్ జవహర్, నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వనమాడి వెంకటేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్ తదితరులు అమరావతి రైతులకి స్వాగతం పలికారు. సుమారు 6 కి.మీ పొడవు గల కొవ్వూరు గామన్ బ్రిడ్జ్‌పై అశేష జనసందోహం ఎదురేగి స్వాగతం పలకగా, కళాకారుల కోలాటాలా నడుమ రైతుల పాదయాత్ర కన్నుల పండుగగా సాగింది. గోదావరిలో సుమారు 200 పడవలు గ్రీన్ బెలూన్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్నం 2గంటలకు రైతుల యాత్ర కాతేరు గ్రామానికి చేరుకున్నారు. అక్కడ 3.30వరకు రైతులు భోజన విరామం తీసుకున్నారు. అనంతరం వేంకటాద్రి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ... అజ్మీర్ దర్గా నుంచి తెచ్చిన పవిత్రమైన చాదర్ ను అమరావతి రైతులకు బహుకరించారు. అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సాయంత్రం 4 గంటలకు తిరిగి రైతులు పాదయాత్ర చేపట్టారు. 6.10కి రాజమండ్రి మల్లయ్య పేట జంక్షన్‌కు చేరుకున్నారు. ఇక్కడ వైసీపీ కార్య కర్తలు అమరావతి యాత్రకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆటంకం కలిగించే ప్రయత్నం చేశారు. వారెంత రెచ్చ గొట్టిన అమరావతి రైతులు సంయమనంతో ముందుకు సాగారు. సాయంత్రం 6.45కి యాత్ర ఏపీ పేపర్ మిల్‌కు చేరుకోవడంతో అమరావతి రైతులు 36వ రోజు పాదయాత్ర ముగిసింది.

## సంఘీభావం తెలిపిన ప్రముఖులు

కొవ్వూరు ద్విసభ్య కమిటీ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, గోపాలపురం ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ రాజ్యసభసభ్యులు సుజనా చౌదరి, తోట సీతామహాలక్ష్మీ, మాజీ మంత్రులు కామినేని శ్రీనివాస్, అయ్యన్న పాత్రుడు, పీతల సుజాత, టీవీ 5 చైర్మన్ బి.ఆర్ నాయడు, మాజీ ఎమ్మెల్యే జ్యోతల నెహ్రూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు,పాలకొల్లు ఎమ్మెల్యే డి.రామానాయుడు,మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్న రాజప్ప, ఏలూరు ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణ, పోలవరం ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్, బీజేపీ ఎంపీ సుజనాచౌదరి, మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కామినేని శ్రీనివాస్, టిడిపి నేతలు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, చంద్రు శ్రీవర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో రైతులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల నేతలు వచ్చి అమరావతి రైతులకు తమ తమ పూర్తి సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు.

## నేటి పాదయాత్ర ఇలా...!

అమరావతి మహాపాదయాత్ర మంగళవారం సాగే రూట్ మ్యాప్ వివరాలను జెఎసి ప్రకటించింది. మంగళవారం ఉదయం 08:30 గంటలకు రాజమండ్రి మల్లయ్యపేటలో ప్రారంభమయ్యే పాదయాత్ర మున్సిపల్ స్టేడియం వరకు కొనసాగుతుంది. అక్కడ భోజన విరామం తీసుకుంటారు. అక్కడనుంచి మోరంపూడి జంక్షన్ వరకు సాగి అక్కడ బసచేస్తారు. యాత్ర రాజమండ్రి నగరంలో కొనసాగుతుండటంతో భారీఎత్తున మద్దతుదారులు వచ్చే అవకాశమున్నందున 37వ రోజు కేవలం 8కిలోమీటర్ల మేర మాత్రమే యాత్ర సాగేలా రూట్ మ్యాప్ రూపొందించారు.





# జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలి!

## మేరీల్యాండ్ మినీ మహానాడులో కోమటి జయరాం పిలుపు



మేరీల్యాండ్ (చైతన్యరథం), అక్టోబర్ 17: ఎన్టీఆర్ స్ఫూర్తితో జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని యుఎస్ఎ ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డినేటర్ కోమటి జయరాం తెలుగుదేశం పార్టీ కేడర్ కు పిలుపునిచ్చారు. అమెరికా లోని మేరీలాండ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా 6వ మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎన్నారై కోఆర్డినేటర్ జయరాం మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ వికృత చేష్టలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. వైసిపి దోపిడీ పాలన చూసి ప్రవాసాంధ్రులు ఏపిలో పెట్టుబడి పెట్టడానికి వెనకాడుతున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న వేళ హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు తొలగించడంపై తెలుగువారు తీవ్ర మనస్తాపానికి గురయ్యారన్నారు. తెలుగువాడి గుండె చప్పుడైన ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

### వికేంద్రీకరణపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు: వైవిబి

మాజీ ఎమ్మెల్సీ, పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థలు నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డికి వికేంద్రీకరణ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అమరావతి రైతుల పాదయాత్రను అడ్డు కోవటమేమిటని ప్రశ్నిం చారు. న్యాయస్థానం అనుమతితో అమరావతి రైతులు పాదయాత్ర చేస్తుంటే సాక్షాత్తు మంత్రులే ఆటంకాలు కల్పించడం కోర్టు ధిక్కరణ అవుతుందన్నారు.

### ప్రజాస్వామ్యాన్ని అపహ్యాసం చేస్తున్న జగన్: మన్నవ

మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ ఏపీలో చట్టబద్ధ పాలన లేదని, పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారన్నారు. ప్రశ్నించిన వారిని అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారన్నారు. విశాఖలో భూములు దోచుకున్న విజయసాయిరెడ్డిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రావుల శ్రీనాథ్ నేతృత్వంలో ఈ శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులు గేయాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో తానా పూర్వ అధ్యక్షుడు సతీష్ వేమన, బోయపాటి వెంకట రమణ, డి.వి శేఖర్, ప్రొఫెసర్ నరేన్ కొడాలి, రవి మందలపు, శ్రీనివాస్ కూకుట్ల, భాను మాగులూరి, మహేష్ నెలకుదిటి, శ్రీనివాసరావు దామా, శ్రీనివాసరం సామినేని, వాసు గోరంట్ల, శివ నెల్లూరి, జానకి భోగినేని, హర్ష పేరంనేని, వెంకట్ కూకట్ల, హరీష్ కూకట్ల తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం

ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు. నందమూరి తారక రామారావు గారికి భారత రత్న ఇవ్వాలని, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని, అమరావతి రైతుల పాదయాత్ర విజయవంతం కావాలని, పోలవరం నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది. అదేవిధంగా రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు, ప్రతిపక్ష నేతలపై వేధింపులు, అక్రమ కేసులను తీవ్రంగా ఖండించింది. . ప్రభుత్వం అన్నం పెట్టకపోగా కుప్పం, తెనాలి, మంగళగిరి, కడప, సత్తెనపల్లి ప్రాంతాల్లో టీడీపీ ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్లు అడ్డుకోవడం దుర్మార్గమంటూ ఈ చర్యల ను మేరీల్యాండ్ మహానాడు ఖండించింది. వెంకట్ కూకట్ల, జానకి భోగినేని, మహేష్ నెలకుదిటి, శ్రీనివాసరం సామినేని, వాసు గోరంట్ల, శివ నెల్లూరి, హర్ష పేరంనేని, హరీష్ కూకట్ల తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో రవి మందలపు, శ్రీనివాస్ కూకుట్ల, సాయి బొల్లినేని, యాష్ బొద్దు లూరి, భాను మాగులూరి, బోయపాటి వెంకట రమణ, డి.వి శేఖర్ తదితరులు ప్రసంగించారు. వర్జీనియా, పెన్సిల్వేనియా, డెల్లా వేర్ తదితర ప్రాంతాల నుండి భారీగా టిడిపి అభి మానులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.







# టిడిపి విజయంలో కీలక భూమిక వహించండి!

- మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపు
- వైద్యసేవలను మారుమూలలకు చేర్చిన మహనీయుడు ఎన్టీఆర్: గల్ఫ్ టిడిపి అధ్యక్షుడు రావి రాధాకృష్ణ



దుబాయ్(చైతన్యరథం) అక్టోబర్ 17: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ సాధించబోయే ఘన విజయంలో ఎన్ఆర్ ఐ తెలుగుదేశం పార్టీ కీలక భూమిక వహించాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యా రావు పిలుపునిచ్చారు. దుబాయ్‌లో ఎన్ఆర్ఐ టిడిపి యూఏఈ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యుఎఇ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో దుబాయ్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, టిడిపి గల్ఫ్ విభాగం అధ్యక్షులు రావి రాధాకృష్ణ ముఖ్యఅతిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో ప్రవాస టిడిపి నేతలు కీలకపాత్ర పోషించాలన్నారు. గల్ఫ్‌లో వేలాదిమంది టిడిపి అభిమానులున్నారు. వారి స్వస్థలాల్లో ఓటర్లను చైతన్య వంతం చేయడం ద్వారా పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో విధ్వంసక పాలన పోవాలంటే జగన్ దిగి పోవాలన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు తిరిగి గాడిలో పడాలంటే చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, అందుకు ప్రతి ప్రవాసాంధ్రుడు శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ కు కూల్చడం మాత్రమే తెలుసునని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని భావించి మాస్టర్ ప్లాన్ తయారైన అమరావతిని జగన్ తనస్వార్ధ రాజకీయాల కోసం నాశనం చేశారని మండిపడ్డారు. ప్రపంచంలో ప్రతి తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేసిన మహా మనిషి నందమూరి తారక రామారావు అయితే, తెలుగువారు ఆత్మవిశ్వాసంతో జీవించేలా చేసిన ఆదర్శనేత చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీ నుంచి తొలగించి జగన్ ప్రభుత్వం తన శాడిజాన్ని చాటుకున్నారని సూర్యారావు దుయ్యబట్టారు.



**పేదవాడి ఆరోగ్యంపై శ్రద్ధ వహించిన ఎన్టీఆర్: రావి రాధాకృష్ణ**

గల్ఫ్ టిడిపి అధ్యక్షులు రావి రాధాకృష్ణ మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిన ఏకైక స్వర్గీయ ఎన్టీఆర్. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని ఆయన బలంగా విశ్వసించి ప్రణాళికలు రూపొందించారన్నారు. మారుమూల మండల కేంద్రాలలో పి. హెచ్. సిలను నెలకొల్పాలని 1985లో తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించినప్పుడు అదో సంచలనం. మారుమూల పల్లెల నుంచి హైదరాబాద్‌లో నిమ్స్ వంటి సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రుల వరకు ప్రతి విషయంలో ఎన్టీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. స్వరాష్ట్రంలో సేవలందించాలన్న ఎన్టీఆర్ విజ్ఞప్తిని మన్నించి అనేక మంది ఎన్నారై వైద్యులు మాతృదేశానికి వచ్చి సేవలందించారు. నాటి ఎన్టీఆర్ పిలుపుతో డాక్టర్ కాకర్ల సుబ్బారావు చేత ప్రభుత్వ అధ్వర్యంలో నిమ్స్ పేరుతో ఒకసూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిని రూపుదిద్దారు. నేటి కార్పోరేట్ ఆసుపత్రుల కంటే నిమ్స్‌ను మెరుగ్గా తీర్చి దిద్దిన ఘనత అన్న ఎన్టీఆర్‌కే దక్కుతుంది. ఎన్నారైల సూచన మేరకు వైద్య విద్యా భోధన వసతులను కూడా మెరుగుపర్చారు, అందులో భాగంగానే వైద్య విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారన్నారు. ఇటువంటి నేపథ్యం కలిగిన వైద్య విశ్వవిద్యా లయానికి ఎన్టీఆర్ పేరును తొలగించడం బాధాకరం. దీన్ని తెలుగు వారంతా ముక్త కంఠంతో ఖండించాలని రావి రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో యూఏఈ తెలుగు దేశం నాయకులు విశ్వేశ్వరరావు , ఖాదర్ బాషా, వాసురెడ్డి, నిరంజన్ రవికిరణ్, హరి, జాఫర్‌అలీ, దుర్గా ప్రసాద్, బాబ్జీ, శ్రీనివాస్, షబ్బీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అడిలైడ్‌లో ఎన్ఆర్ఐ టిడిపి సుహృద్భావ సమావేశం

**ఎన్టీఆర్ శతజయంతి వేడుకల నిర్వహణపై సమీక్ష**

అడిలైడ్ (చైతన్యరథం), అక్టోబర్ 17: తెలుగు వారి సాంప్రదాయ ఐక్యత మహోత్సవం ఆస్ట్రేలియాలోని అడిలైడ్ నగరంలో దక్షిణ ఆస్ట్రేలియా ఎన్ఆర్ఐ టీడీపీసెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగువారికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతెచ్చిన మహనీయుడు అన్న నందమూరి తారకరామారావు. ఎన్టీఆర్ స్ఫూర్తితో స్థానికంగా నివాసముంటున్న తెలుగు ప్రజలను ఐక్యం చేయాలనే ఉద్దేశంతో సుహృద్భావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులకు సాంప్రదాయ ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. అడిలైడ్‌లో ఉండే తెలుగువారంతా పెద్దసంఖ్యలో ఒక చోట చేరడంతో పండుగ వాతావరణం నెలకొంది. వచ్చే ఏడాదికి ఎన్టీఆర్ జన్మించి 100సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శత జయంతి వేడుకలును అడిలైడ్ నగరంలో భారీగాస్థాయిలో నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్వహించారు. అందులో తెలుగు వారందరినీ భాగస్వాములని చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా సన్నద్ధతలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలుగుదేశం అడిలైడ్‌కమిటీ సభ్యులు తెలిపారు.



## జాతీయం
## NATIONAL NEWS

# ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నివాసంపై దాడి







న్యూఢిల్లీ, అక్టోబరు 17: ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ ఇంటిపై సోమవారం కొందరు దుండుగులు దాడి చేసి, కార్లను ధ్వంసం చేశారు. కొందరు వ్యక్తులు తమ ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నించారని, తన నివాసం వద్ద పార్కింగ్‌లో ఉన్న తన తల్లి, తన వాహనాలను ధ్వంసం చేసినట్లు ఆమె ట్విటర్‌లో తెలిపారు. అయితే, ఆ సమయంలో తను, తన తల్లి ఇంట్లోలేనట్లు పేర్కొన్నారు. కార్ల అద్దాలు పగలగొట్టిన ఫొటోలను జతపరిచారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. తన ట్వీట్‌ను ఢిల్లీ పోలీసులకు ట్యాగ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఒక నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అయితే, స్వాతి ఇంటిపై దాడి జరగడానికి కారణాలు తెలియలేదు. పోలీసులు ఇంకా నిర్ధారించలేదు. ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన మిరిండా హౌస్ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె ఒక ట్వీట్ చేసిన కొద్ది గంటలకే ఈ దాడి జరిగింది. క్యాంపస్‌లో దీపావళి పండుగను చూసేందుకు కొందరు యువకులు కళాశాల గోడలు ఎక్కి సెక్సీయస్ట్ నినాదాలు చేశారనే ఆరోపణలపై మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నగర పోలీసులకు, ఢిల్లీ యూనివర్సిటీ మిరాండా హౌస్‌కు నోటీసులు జారీ చేసింది. ఫెస్టివల్ సమయంలో కళాశాల ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను సైతం స్వాతి మలివాల్ ప్రశ్నించారు. కాగా, కొద్దిరోజుల క్రితమే రియాలిటీ షో బిగ్ బాస్ నుంచి నిర్మాత సాజిద్ ఖాన్‌ను తొలగించాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాసినందుకు తనను రేప్ చేస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో బెదరింపులు వస్తున్నాయని స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## జస్టిస్ చంద్రచూడ్ సీజేఐగా నవంబరు 9న ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 17: తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ డీవై చంద్ర ˘హాడ్ నియమితులైనట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం ట్వీట్ చేశారు. 50వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ఆయన నవంబరు 9న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 'భారత రాజ్యాంగం అందించిన అధికారాన్ని ఉపయోగించి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను 2022 నవంబరు 9నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిగా గౌరవనీయులైన రాష్ట్రపతి నియమించారు' అని ఆయన పేర్కొన్నారు. జస్టిస్ చంద్రచూడ్ 2024 నవంబరు 10 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. కాగా, సీజేఐ లలిత్ నవంబరు 8న పదవీ విరమణ చేయనున్నారు.

# పోటీ నుంచి తప్పుకున్న బీజేపీ అభ్యర్థి మూర్జి పటేల్

**ఏకగ్రీవం కానున్న ఎంఎన్ఎస్ అభ్యర్థి రుతుజ లట్కే**





ముంబై, అక్టోబరు 17: మహారాష్ట్రలోని అంధేరి ఈస్ట్ ఉపఎన్నిక పోటీ నుంచి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తప్పుకుంది. ఇప్పటికే వేసిన నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలని తమ పార్టీ అభ్యర్థి మూర్జి పటేల్‌ను బీజేపీ ఆదేశించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాన్‌కులే సోమవారం ఈ విషయాన్ని తెలిపారు. పోటీ నుంచి అభ్యర్థిని ఉపసంహరించుకోవాలని పార్టీ నిర్ణయించిందని, లేకుంటే తామే నెగ్గి ఉండేవారమని అన్నారు. బీజేపీ గతంలో కూడా కొన్ని ఉప ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉందని చెప్పారు. ఎమ్మెల్యే రమేష్ లత్కే మే నెలలో గుండెపోటుతో మరణించడంతో అంధేరి(తూర్పు) శాసనసభా స్థానం ఖాళీ అయింది. ఈ స్థానానికి నవంబర్ 3న ఉపఎన్నిక జరగనుంది. దివంగత ఎమ్మెల్యే రమేష్ లట్కే స్థానంలో ఆయన భార్య రుతుజ లట్కే పోటీ చేస్తున్నందున,ఆమె ఎన్నిక ఏకగ్రీవం చేయాలని, ఆమెపై పోటీకి అభ్యర్థిని నిలపవద్దని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ థాకరే ఆదివారం లేఖరాశారు. ఈ నేపథ్యంలో తమ అభ్యర్థిని ఎన్నికల బరి నుంచి ఉపసంహరించుకోవాలని బీజేపీ నిర్ణయించింది. నామినేషన్ల ఉపసంహరణ గడువుసోమవారంతో ముగిసింది.ఉపఎన్నికల్లో రుతుజలట్కే ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న ఆకాంక్షను ఎన్‌సీపీచీఫ్ శరద్‌పవార్ కూడా ఆకాంక్షించారు.

# నాగ్‌పూర్ స్థానిక ఎన్నికల్లో బీజేపీ ఘోర పరాజయం

**ఘన విజయం సాధించిన కాంగ్రెస్**

నాగ్‌పూర్, అక్టోబరు 17: మహారాష్ట్రంలోని నాగ్‌పూర్‌లో పంచాయతీ సమితిలకు జరిగిన చైర్‌పర్సన్‌లు, డిప్యూటీ చైర్‌పర్సన్‌ల ఎన్నికల్లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. మొత్తం 13 పంచాయతీ సమితిలలో ఒక్క చైర్‌పర్సన్ పదవిని కూడా బీజేపీ గెలుచు కోలేకపోయింది. కేవలం మూడు డిప్యూటీ చైర్‌పర్సన్ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. కాంగ్రెస్ 9 చైర్ పర్సన్ స్థానాలను, శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) మూడు స్థానాలను, శివసేన ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. 8డిప్యూటీ చైర్‌పర్సన్ పదవులు కాంగ్రెస్‌కు దక్కాయి. మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వంటి పలువురు సీనియర్ బీజేపీ నాయకుల స్వస్థలం నాగ్‌పూర్ అయినప్పటికీ ఆ పార్టీ ఘోర పరాజయం పొందింది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయం కూడా ఇక్కడే ఉంది.




## డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా సేనలు

### అంధకారంలో 585 ఉక్రెయిన్ పట్టణాలు



కీవ్: గత 24 గంటల నుంచి రష్యా భీకర దాడులు చేస్తోంది. డ్రోన్లతో విరుచుకుపడుతోంది. దీంతో ఉక్రెయిన్‌లోని 585 పట్టణాలు, గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఈ విష యాన్ని ఉక్రెయిన్ డిప్యూటీ మంత్రి యేవెన్ యేనిన్ తెలిపారు. కేవలం కీవ్‌ను మాత్రమే కాదు, యావ త్ ప్రాంతాన్ని భయానకంగా మార్చినట్లు యేనిన్ ఆరోపించారు. ఉక్రెయిన్‌లోని విద్యుత్తు సంబంధిత కేంద్రాలను రష్యా టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎనర్జీ పరిశ్రమలో భయాందోళనలు సృష్టించాలని చూస్తున్నారని యేనిన్ ఆరోపించారు. నార్త్ ఈస్ట్రన్ సుమీ ప్రాంతంలో జరిగిన దాడిలో నలుగురు మృతిచెందారు. సాధారణ పౌరులు ఎవ్వరూ రష్యా డ్రోన్లను పేల్చరాదు అని ఉక్రెయిన్ అధికారులు వార్నింగ్ ఇచ్చారు. శిక్షణ లేని వ్యక్తులు డ్రోన్లను సరైన రీతిలో నేలకూల్చలేరని, దాని వల్ల గాయాలు అయ్యే రిస్క్ ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఎగిరే డ్రోన్లను చూసిన వారు ఆ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు.

### ఖైదీల మార్పిడిలో భాగంగా...

## 108మంది రష్యా మహిళా ఖైదీల విడుదల



కీవ్: రష్యాతో మొదటి మహిళా ఖైదీల మార్పిడిలో భాగంగా 108 మంది మహిళలను విడుదల చేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది. తిరిగి వచ్చిన వారందరినీ మాస్కోకు తరలించి వైద్య, మానసిక సహాయాన్ని అందజేస్తామని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. దాదాపు ఎనిమిది నెలల యుద్ధం తర్వాత మాస్కోతో తొలిసారిగ మహిళా ఖైదీల మార్పిడి జరిగిందని, రష్యాతో 100 మందికి పైగా ఖైదీలను మార్చుకున్నట్లు ఉక్రెయిన్ సోమవారం ప్రకటించింది. ఈరోజు పెద్ద ఎత్తున యుద్ధ ఖైదీల మార్పిడి జరిగింది. మేము 108 మంది మహిళలను చెర నుండి విముక్తి చేసాము.

ఇది మొదటి మొత్తం మహిళల మార్పిడి అని ఉక్రెయిన్ ప్రెసిడెన్సీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ సోషల్ మీడియాలో తెలిపారు. తూర్పు ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ విడిపోయిన ప్రాంత అధిపతి డెనిస్ పుషిలిన్ మార్పిడిని ధృవీకరించారు. స్వాప్‌లో అంగీకరించిన 110 మందిలో ఇద్దరు వ్యక్తులు రష్యాలోనే ఉండాలని నిర్ణయించుకున్నారని చెప్పారు.

ఉక్రెయిన్ నుండి తిరిగి వచ్చిన 72 మంది ఫిబ్రవరి నుండి ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న పౌర నౌకల సిబ్బంది అని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. తిరిగి వచ్చిన వారందరినీ మాస్కోకు తరలించి వైద్య, మానసిక సహాయాన్ని అందజేస్తామని పేర్కొంది. మార్పిడి చేసుకున్న వారిలో కొంతమంది తల్లులు, వారి కుమార్తెలు కలిసి ఉన్నారు. మారియుపోల్‌లోని అజోవ్‌స్టాల్ స్టీల్ వర్క్స్‌లో 37 మంది లొంగిపోయారని ఉక్రెయిన్ ప్రతినిధి యెర్మాక్ చెప్పారు.


ఆయన విడుదల చేసిన చిత్రాల్లో డజన్ల కొద్దీ మహిళలు ఉండగా, వారిలో కొందరు కోట్లు ధరించి సైనిక అలసటతో తెల్లటి బస్సుల నుండి దిగడం కన్పించింది. ఆగ్నేయ ఉక్రెయిన్‌లోని అజోవ్ సముద్రంలోని ఓడరేవు నగరమైన మారియుపోల్, దాని అజోవ్‌స్టల్ స్టీల్ ప్లాంట్‌లోని భూగర్భ సొరంగాల దట్టమైన నెట్‌వర్క్‌ కేంద్రీకృతమై ఉన్న ప్రాంతంలో రష్యన్ బాంబు దాడులను వారాలపాటు ఉక్రెయిన్ తట్టుకుంది.

## గ్లోబల్ ప్రధాన సమస్యలపై చైనాతో కలసి పనిచేసేందుకు సిద్ధం

### అమెరికా విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్

వాషింగ్టన్: వాతావరణ మార్పు, ప్రపంచ ఆరోగ్యం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చైనా, అమెరికా కలిసి పనిచేయాలని ప్రపంచం ఆశిస్తున్నదని అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. ఇందుకోసం జిన్‌పింగ్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అమెరికా చెబుతోంది. జిన్‌పింగ్ చైనాను మరింత దూకుడు దిశలో నడిపిస్తున్నారని, ఆయన మూడవ సారి పదవికి సిద్ధమవుతున్నందున భాగస్వామ్య ప్రయోజనా లపై సహకరించడానికి ఆసక్తి చూపుతున్న యునైటెడ్ స్టేట్స్ సోమవారం తెలిపింది. జిన్‌పింగ్ నాయకత్వంలో ఇటీవలి సంవత్సరాలలో చాలా భిన్నమైన చైనా ఉద్భవించడాన్ని మేము చూశాము అని విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. ఇది స్వదేశంలో మరింత అణచివేత, విదేశాల్లో మరింత దూకుడుగా ఉంటుంది. అనేక సందర్భాల్లో ఈ వైఖరి మన స్వంత ప్రయోజనాలకు, అలాగే మన స్వంత విలువలకు సవాలుగా ఉంటుందని అతను స్టాన్‌ఫోర్డ్ విశ్వ విద్యాలయంలో మాజీ కార్యదర్శి కండోలీజా రైస్ ఒక ఫోరమ్‌లో అన్నారు. కానీ ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సంబంధాన్ని బంపర్ స్టిక్కర్ గా తగ్గిం చకూడదని బ్లింకెన్ అన్నారు. వాతావరణ మార్పు, ప్రపంచ ఆరోగ్యం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై రెండు శక్తులు కలిసి పనిచేయాలని ప్రపంచం ప్రాథమికంగా ఆశిస్తున్నదని అయన అన్నారు. ఈ లక్ష్యచేధనలో చైనా భాగస్వామి కాకపోతే మనం వాతావరణాన్ని ఎదుర్కోలేమని మాకు తెలుసునని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ సమస్యలపై యునైటెడ్ స్టేట్స్, చైనా మధ్య ఏకాభిప్రాయం రాకపోతే పరిష్కరించడం చాలా కష్టమని బ్లింకెన్ చెప్పారు.

ఇదిలావుండగా బాలిలో వచ్చే నెలలో గ్రూప్ ఆఫ్ 20 సమ్మిట్ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌ను జిన్ పింగ్ కలుస్తారని భావిస్తున్నారు. ఇద్దరూ తమ దేశాల అగ్ర నాయకులు అయిన తర్వాత ఇది మొదటి కలయిక కానుంది.



# పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వండి

● ఉన్నం హనుమంతరాయ చౌదరి డిమాండ్



**కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 17:** సోమవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో స్థానిక టీడీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి రామ్మోహన్ చౌదరిలు మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అందులో ప్రధానంగా వేరుశనగ, టమోటా, మిరప, మొక్కజొన్న, బొప్పాయి, పత్తి, వరి పూర్తిగా నీటమునిగిపోయాయని తెలిపారు. రైతులు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి కానీ స్థానిక మంత్రికి కానీ ఇవేమీ పట్టించుకోవడంవలేదని దుయ్యబట్టారు. ఇప్పటికే రైతులు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిద్రమత్తు వీడి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆర్జీ శివశంకర్, మండల పార్టీ కన్వీనర్ డీకే రామాంజనేయులు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైపీ రమేష్, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ ఎంపీపీ రాయల శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చెర్మెన్ గౌని శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కునే సాయినాథ్, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి సత్తి, అక్కమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మల్లిపల్లి నారాయణ, మోరేపల్లి రాము, ఉటంకి రామాంజనేయులు, జీపీ నారాయణ, ఇటుకల రామాంజనేయులు, సునీల్ కుమార్, బసవరాజు, నారాయణ స్వామి, గోళ్ళ రాము, 13వ వార్డ్ రామాంజనేయులు, 19 వవార్డ్ మహేష్, రామకిష్టప్ప, అండేపల్లి ముత్యాలు, రజినీకాంత్ గంగిరెడ్డి, శివ, మహేష్, సన్నప్పయ్య, రామాంజనేయులు, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బాసటగా నిలిచిన ప్రభాకర్ చౌదరి

● భోజనం, దుస్తులు, మందులు పంపిణీ



**అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 17:** : మానవతా హృదయంతోనే మానవ సేవయె మాధవసేవ అని మాజి శాసన సభ్యులు ప్రభాకర చౌదరి గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనంతలో సర్వం కోల్పోయిన బాధితులకు బాసటగా నిలుస్తున్నారు. మన వంతు సహాయంగా ప్రభుత్వం ఏదైతే చేయదల్చిందో దానికి దీటుగా సాయం చేద్దామనే నినాదంతో వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపుతో అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సాయం అందించేందుకు ముందుకు వచ్చాయి. గత ఐదు రోజులుగా ఆధారం కోల్పోయి అలమటిస్తున్న అభాగ్యులకు అన్న పానీయాలను బీస్కేట్ పాకేట్లను అందిస్తూ విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా అవే అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత హెూమియో మందులు సైతం ఉచితంగా అందించారు. సర్వం కోల్పోయి దోమలతో చలిగాలులతో ఇబ్బంది పడుతున్న వరద బాధితులకు వేలాది దుప్పట్లు తెప్పించి మాజీ ప్రభాకర్ చౌదరి నాయకత్వంలో ప్రతి ఇంటికి చేరే విధంగా పార్టీ శ్రేణులు శ్రీకారం చుట్టారు. అనంతపురం శివారు ప్రాంతాలైన రాజీవ్ కాలనీ పంచాయతీ రామయ్య కాలనీలో క్లస్టర్ ఇంచార్జ నాగరాజు మరియు డివిజన్ అధ్యక్షుడు నబిరసూల్ ఆద్వరములో దుప్పట్లను ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిదులుగా రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ నారాయణ స్వామి యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీధర్, నగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి, కూచి హరి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు, రాయల్ రఘు, మార్కెట్ మహేష్, గోపాల్ గౌడ్, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, పావురాల శేఖర్, ఈడిగ మారుతి గౌడ్, సురేంద్ర, అజీజ్, సున్నం శ్రీనివాసులు, బెస్త శంకర్ రమేష్ బాబు, రవి చౌదరి, బోయ శీన, పరశురామ్ లింగానాయుడు, గౌస్, వెంకట్,లక్ష్మి వరలక్ష్మి, ఆయేషా, సాయిరాం, ఉప్పరనాగేంద్ర , అశోక్, కృష్ణమూర్తి, కళ్యాణి, శశికళ, సుధా, హుస్సేన్, వల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు వద్దని రైతుల ఆందోళన

● పొలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీ.. మీటర్లు తీయించి తిప్పి పంపిన టీడీపీ శ్రేణులు



**కళ్యాణదుర్గం(చైతన్యరథం) అక్టోబర్ 17:** అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం, పాలవెంకటాపురం గ్రామంలో రైతులు తిరుగుబాటు చేశారు. తమ గ్రామంలో రైతులకు చెప్పకుండా పొలాల్లో పంపు సెట్లకు మీటర్లు బిగించి వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. వీరికి మద్దతుగా కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు తోపాటు బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాలకు చెందిన టీడీపీ నేతలు సంఘీభావం తెలిపారు. మీటర్లు బిగించే కాంట్రాక్టర్‌కు సంబంధించిన ట్రాక్టర్ ఆపేసి ట్రాక్టర్ ముందు పంట పొలాల్లోనే ధర్నా నిర్వహించారు. అంతకుముందు పంట పొలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సంబంధిత కాంట్రాక్టర్, ట్రాన్స్కో లైన్మెన్ బిగిస్తున్న పరికరాల వివరాలు గురించి అడిగితే తమకు ఏమి తెలియదు అని తెలిపారు. తమ అనుమతి లేనిదే మీటర్లు బిగించకూడదని రైతులు తెగేసి తెలుపగా మీటర్లను విప్పి వెనక్కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రైతులు గత టీడీపీ ప్రభుత్వాలలో రైతులను ఎంతో ఆదుకున్నారని ప్రస్తుతం రైతు నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఉమా మహేశ్వర నాయుడు తో పాటు ఇతర తెదేపా నాయకులు మాట్లాడుతూ పక్కనే ఉన్న తెలంగాణలో రైతులపై భారం పడుతుందని మీటర్లు బిగించబోమని ప్రభుత్వంలోని పెద్దలు స్పష్టం చేశారని, మన ప్రభుత్వంలో మాత్రం జగన్మోహన్ రెడ్డి అప్పులు తీసుకురావడానికి రైతులపై మోసపూరితమైన భారాన్ని రైతులపై వడ్డించేందుకు సమాయత్తమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం,శెట్టూరు మండల టీడీపీ నాయకులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు.

# కోవూరులో టీడీపీ నేత షేక్ గౌస్‌బాషా దారుణ హత్య

● పరామర్శించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**కోవూరు (చైతన్యరథం) అక్టోబర్ 17:** హత్య కావింపబడిన పడుగుపాడు పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ బాషా కుటుంబాన్ని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. పార్టీలో నిబద్ధత కమిట్మెంట్ కలిగిన నాయకుడు షేక్ గౌస్ బాషాను పార్టీ కోల్పోవడం బాధాకరమన్నారు. బాషా లేని లోటు తీర్చలేదని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. బాషాను అఘుంతకులు కావాలనే కిరాతకంగా హత్య చేశారని తెలుస్తోందన్నారు. బాషా హత్యపై పోలీసులు వెంటనే దర్యాప్తు జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. గౌస్‌బాషా కుటుంబ సభ్యులకు సైతం ప్రాణహానీ ఉందని, వెంటనే అధికారులు స్పందించి వారికి తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి



**పల్నాడు (చైతన్యరథం) అక్టోబర్ 17:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం పెదకూరపాడు మండలం పరస, కంభంపాడు, జలాలపురం గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. తుపాన్ వలన మెట్ట పంటలైన పత్తి, మిరప, మినుము పూర్తిగా దెబ్బతిన్న ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పంట నష్టాల గురించి కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం సరైందికాదన్నారు. రైతుల పట్ల అయనకున్న చిత్తశుద్ధిని బహిర్గతం చేస్తోంది. విపత్తుల సమయంలో జగన్ ఎప్పుడైనా క్షేత్రస్థాయిలో పర్యటించారా? జగన్ సర్కారు రైతుల మీద కూడా వ్యాపారం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో బాలకృష్ణ పర్యటన



హిందూపురం: భారీ వర్షాల కారణంగా హిందూపురం పట్టణంలో ముంపునకు గురైన శాంతినగర్, చౌడేశ్వరి కాలనీ, ఆర్టీసీ కాలనీ, ఫళనీ నగర్‌లో ఎమ్మెల్యే& నందమూరి బాలకృష్ణ పర్యటించారు. మోకాళ్ల లోతు నీళ్లలో నడిచివెళ్లి బాధిత కుటుంబాలని పరామర్శించి నిత్యావసర వస్తువులు, తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు.





# రజకులను రాజకీయంగా వెనక్కి నెట్టేసిన జగన్‌రెడ్డి



**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 17:** బలహీన వర్గాలను సామాజిక రాజకీయంగా బలోపేతం చేయాలనే ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, 38వ డివిజన్ పార్టీ అధ్యక్షులు సురభి బాలు ప్రసాద్ ఆధ్వర్యంలో రజకుల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి బాలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో రజకులకు గతంలో ఆదరణ పథకం కింద నిధులు విడుదల చేసి ఉపాధికి తోడ్పాటు ఇచ్చారని, రజకుల అభ్యున్నతికి టీడీపీ సహకారం అందించిందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో రజకులకు రావలసిన నిధులుగానీ, చేతిపనిముట్లు గానీ, విద్యార్థులకు విదేశీ విద్య అందించటం కానీ, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కానీ లేకుండా చేసి రజకులను ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా మరింత వెనక్కి నెట్టేశారని అక్షేపించారు. రజక అభ్యుదయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వల్లూరు మధుసూదన్‌రావు మాట్లాడుతూ రజకులు సమిష్టిగా టీడీపీ వైపు ఉండాలని రజకుల అభ్యున్నతికి నాటి ఎన్టీఆర్ నుండి నేటి చంద్రబాబు నాయుడు వరకు ఎంతో సహకారం అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్‌టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, మైనార్టీ నాయకులు ఎమ్మెస్ బేగ్, రజక సంఘం నాయకులు కంభంపాటి గాంధీ, నాంపల్లి కోటేశ్వరరావు, ముదిగొండ శివ, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న మైనార్టీ నాయకులను అడ్డుకున్న పోలీసులు



**రాజమండ్రి (చైతన్యరథం) అక్టోబర్ 17:** అమరావతి రైతుల మహా పాదయాత్రకు సంఘీభావం తెలుపడానికి రాజమండ్రి వెళుతున్న మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులను పోలీసులు అడ్డగించారు. మూడు రాజధానుల కథలు ప్రజలు నమ్మకపోవడంతో, ప్రజా రాజధాని అమరావతికి వస్తున్న మద్దతును తక్కువ చేసి చూపే యత్నంలో, పోలీసు వ్యవస్థను అధికార ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు.

## చీరాలలో ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**చీరాల (చైతన్యరథం) అక్టోబర్ 17:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు సమస్యలు గురించి ప్రజలకు వివరిస్తూ చీరాల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చీరాల మండలంలోని కొత్తపాలెం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. కొత్తపాలెం గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన 20 కుటుంబాలు చీరాల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నిత్యావసర ధరలు, గ్యాస్, వంట నూనే, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలపై విపరీతమైన పన్నుల భారం మోపి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మద్యం ధరలు పెంచడమే కాకుండా కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల మరియు కొత్తపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, బాపట్ల పార్లమెంట్ నాయకులు, వివిధ విభాగాల నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు మార్పుపై బెందాళం అశోక్ రిలే నిరాహార దీక్ష

● పేరు మార్పు దుర్మార్గం



**శ్రీకాకుళం (చైతన్యరథం) అక్టోబర్ 17:** ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని నిరసిస్తూ సోమవారం టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జగన్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరు మార్పును ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. గత ముఖ్యమంత్రులు ఎవరూ చేయని పనిని.. ఇప్పుడు ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రజలకు చెప్పాలన్నారు. వైఎస్ డాక్టర్ కాబట్టి హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టామంటున్న మంత్రి రజని.. ఏ ఆరోగ్య పట్టా ఉందని ఆరోగ్య శాఖకు మంత్రిగా ఉన్నారని ప్రశ్నించారు. ఎన్టీఆర్ పేరు మార్పును షర్మిల తప్పని చెబుతుంటే.. ఎన్టీఆర్ భార్య అని చెప్పుకొనే ఒక నీచమైన వ్యక్తి సమర్ధించడం దారుణమన్నారు. ఇలాంటి వారు బతికేందుకు అర్హులు కాదన్నారు. ఎన్టీఆర్ పేరు మార్పును ప్రశ్నించలేని నేతలు వైసీపీలో కొనసాగే కంటే చావడం మేలన్నారు. 'ఇలాగైతే భవిష్యత్తులో మేమేం చేయాలి. వైఎస్సార్ విగ్రహాలను బంగాళాఖాతంలో కలపమంటారా? అయినా, అలాంటి సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదు. ఎన్టీఆర్ పేరు పెట్టే వరకు ఆందోళన కొనసాగిస్తాం' అని అశోక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రకు అడ్డంకులు సరికాదు

● రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోంది: దేవినేని ఉమా



**కొవ్వూరు (చైతన్యరథం) అక్టోబర్ 17:** అమరావతి టూ అరసవల్లి రైతుల మహా పాదయాత్ర 36వ రోజు సోమవారం కొనసాగింది. ఉదయం కొవ్వూరు నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. అనన్య థియేటర్, ఎల్ఐసీ సెంటర్, విజయవిహార్, బస్టాండ్ సెంటర్, మెరకవీధి వాటర్‌ట్యాంకు మీదుగా గామన్‌బ్రిడ్జిపై నుంచి రాజమహేంద్రవరం కాతేరులో ప్రవేశిస్తుంది. మధ్యాహ్న భోజనం అనంతరం మల్లయ్యపేట వరకు పాదయాత్ర కొనసాగుతుంది. అమరావతి రైతులు సోమవారం మొత్తం 15 కిలోమీటర్లు నడిచారు. హోంమంత్రి తానేటి వనిత సొంత నియోజకవర్గం కావడంతో.. రాజధాని రైతుల పాదయాత్రపై పోలీసుల ఆంక్షలు విధించారు. గామన్ బ్రిడ్జిపై నుంచి వెళ్లేందుకు అభ్యంతరం తెలిపారు. రూట్ మార్చుకోవాలని జేఏసీ నేతలకు నోటీసులు ఇచ్చేందుకు.. రెండురోజుల కిందట ప్రయత్నించారు. అయితే నోటీసులు తీసుకునేందుకు జేఏసీ నేతలు నిరాకరించారు. దీంతో కొవ్వూరులో పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. రైతుల పాదయాత్రకు స్థానిక టీడీపీ నేతలతో పాటు పలువురు ప్రముఖులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమరావతి రైతుల పాదయాత్రకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని, పాదయాత్రకు నిరసన తెలపొచ్చంటూ మీ అధికారులే చెప్తారు. ముఖ్యమంత్రి బయటకు వస్తే మాత్రం షాపులు మూపిస్తారు, పరదాలు కడతారు. ప్రతిపక్షనేతల సభలకు అనుమతులు ఇవ్వరు. బయటకు రాకుండా హౌస్ అరెస్టులు చేస్తారా? ఇదెక్కడి రాజ్యాంగం జగన్‌రెడ్డి అంటూ టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

● అధిక వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బీ.వీ



**ఎమ్మిగనూరు (చైతన్యరథం) అక్టోబర్ 17:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మిరప పంటలను, నకిలీ విత్తనాల వలన నష్టపోయిన పంట పొలాలను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వరరెడ్డి సోమవారం పరిశీలించారు. ఎమ్మిగనూరు మండలంలోని కె తిమ్మాపురం, దైవందిన్నె గ్రామాలలో పర్యటించిన ఆయన అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికార వైసిపి పార్టీ ముఖ్యమంత్రి తమది రైతు ప్రభుత్వం అంటూ, రైతుకు ఏ ఒక్క చిన్న కష్టం వచ్చినా వెంటనే ఆదుకుంటామని కోట్ల రూపాయలతో పత్రికా ప్రకటనలు గుప్పిస్తున్నారు గానీ, ఒక్క రైతును సైతం ఆదుకున్న పాపాన పోలేదన్నారు. రైతులకు కనీసం నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. అధిక వర్షాలు, కల్తీ విత్తనాలు మూలంగా అనేక మంది రైతులు పెద్దఎత్తున నష్టపోయారని వెంటనే వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు బాలకృష్ణ ఆర్థిక సాయం

● 1200 మందికి భోజనం అందజేత



హిందూపురం (చైతన్యరథం) అక్టోబర్ 17: ఇటీవల కురిసిన వర్షాలకు అనంతరం జిల్లాలోని పలు ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ముఖ్యమంగా హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాలు వరద ముంపుకు గురైయ్యాయి. ముంపు బాధితుల్ని ఆదుకోవాలని టీడీపీ శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం చేశారు. మధ్యాహ్నం, సాయంత్రం ముంపు ప్రాంతాలైన చౌడేశ్వరి కాలనీ, మారుతీ నగర్, శాంతి నగర్, గాజులవీధిలోని 1200 మందికి భోజన ప్యాకేట్లు అందజేశారు.

## నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలి : కాగిత కృష్ణప్రసాద్



పెడన (చైతన్యరథం) అక్టోబర్ 17: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పరిశీలించారు. సోమవారం బంటుమిల్లి మండలంలో పర్యటించిన ఆయన నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. అధిక వర్షాల కారణంగా మండలంలో అనేక పంటలు దెబ్బతిన్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలి

● శ్రేణులకు కందికుంట వెంకటప్రసాద్ పిలుపు



కదిరి (చైతన్యరథం) అక్టోబర్ 17: వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కదిరి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకటప్రసాద్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం తలుపుల మండలం అశేషలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... వైసీపీ తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చెత్తకి, మరుగుదొడ్లకు పన్నులు వేస్తున్నారని, ఇది సరికాదన్నారు. నాడు అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిన జగన్‌రెడ్డి అనంతరం ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రాష్ట్రాన్ని దోపిడీ చేస్తూ ప్రజల్ని పిచ్చివాళ్లను చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పెద్దఎత్తున చర్చ చేపట్టాలన్నారు. టీడీపీ గెలుపు చారిత్రక అవసరమని, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆర్టీసీ బస్సు పాసుల పంపిణీ



కావలి (చైతన్యరథం) అక్టోబర్ 17: కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్టీసీ బస్సు పాసులు పంపిణీ చేశారు. అనంతరం సుబ్బానాయుడు మాట్లాడుతూ... గతంలో ఆర్టీసీ బృందం వారు తనను కలిసి బస్సు పాసుల కొరకు ఆర్థిక సహాయం అందించమని కోరడం జరిగిందని, ఈ కార్యక్రమం విద్యార్థుల చదువుకు ఎంతో దోహదపడుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆర్టీసీ బృందం సమక్షంలో పేద విద్యార్థులకు బస్సు పాసులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇకపై కూడా ఆర్టీసీ వారికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైన తాను ముందు ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. రూ.2.40 లక్షల విలువగల బస్సు పాసులను వితరణ చేసినందుకు సుబ్బానాయుడుకి డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు షేక్ కరీముల్లా, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పార్లమెంటు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కాకి ప్రసాద్, రాష్ట్ర యువత కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరు నాగరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ మస్తాన్, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు పి.హనీఫ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్య ప్రకాష్, పట్టణ 31వ వార్డు ఇన్చార్జ్ మంచాల ప్రసాద్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు శానం హరి, కావేటి చిన్న కోటయ్య, పల్లపు కుమార్, రావినూతల వెంకటేశ్వర్లు, రమణ, పులి రమేష్, గొట్టిపాటి రాము మరియు కావలి పట్టణ మరియు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలి : బి.టెక్ రవి





కడప (చైతన్యరథం) అక్టోబర్ 17: కడప జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి రైతులను తక్షణమే ఆదుకోవాలని ఎమ్మెల్సీ బి.టెక్ రవి డిమాండ్ చేశారు. పులివెందుల నుంచి చింతలజూటూరు వైపు వెళు న్న ఆయన మార్గ మధ్యలో సోమవారం టీడీపీ జిల్లా ఉపాధక్షులు రాఘవరెడ్డితో కలిసి దెబ్బతిన్న ఉల్లి పంటను పరిశీలించారు. ఉల్లి గడ్డలు వానకు నాని ఎండబెట్టడం చూసి చలించిపోయారు. పంట పరిస్థితులను అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసినట్లు గొప్పగా చెప్పుకున్నారు. కానీ ఆ నిధిని ఎక్కడ ఏ ప్రాంతంలో అమలు చేశారో ఇప్పటి వరకు ఎవరికీ తెలియదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎలాంటి మేలు చేయక పోయినా కనీసం జిల్లావ్యాప్తంగా లేదా సొంత నియోజకవర్గం పులివెందుల ప్రాంత రైతులను కూడా ముఖ్యమంత్రి జగన్ పట్టించుకోకపోవడం గమనార్హం అన్నారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే కడప ఎంపీ అవినాష్ రెడ్డి గాని ఓ ఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి గాని ఏం చేస్తున్నట్లు అని వారు ప్రశ్నించారు. ఉల్లి రైతులకు వెంటనే న్యాయం చేయాలని. తెలుగుదేశం పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

# సర్పంచ్‌లు ఖాతాలు ఖాళీ చేయడం దారుణం

• పార్వతీపురంలో సర్పంచ్‌ల బిక్షాటన



పార్వతీపురం (చైతన్యరథం) అక్టోబర్ 17: ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత సర్పంచ్‌ల నిదులను ఇతర పథకాలకు దారి మళ్ళీంచడంతో సర్పంచ్‌లు ఖాతాలు ఖాళిగా ఉన్నాయని, పంచాయతీల్లో సర్పంచ్‌లు స్వతహాగా పని చేయలేని పరిస్థితి వచ్చిందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సీతానగరం మండలంలో సర్పంచులు చేపట్టిన బిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అడ్డదారిలో దారిమళ్ళీంచిన నిధులు వెటనే సర్పంచ్‌ల ఖాతాల్లో జమ చేయాలని లేందటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేవడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, సీతానగరం పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శులు రౌతు వేణుగోపాల్ నాయుడు, బోను దేవి చంద్రమౌళి, సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ సర్పంచులు సీతానగరంలో ప్రతీ ఇంటికి తిరిగి భిక్షాటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రామవరం సర్పంచ్ పెంట సత్యం నాయుడు, తామరఖండి సర్పంచ్ మూడడ్ల లలిత, చెల్లంనాయుడు, వలస సర్పంచ్ వాకాడ పారినాయుడు, సీనియర్ నాయకులు సాల హరిగోపాల్ నాయుడు, మాజీ సర్పంచులు బుడితి శ్రీనివాస్, వంజరాపు గుంట స్వామి, పైల నాగభూషణం, ఉడమల సూర్యనారాయణ, పెంట ఉమామహేశ్వరరావు, కర్రి శంకర్రావు, బొత్స వెంకటనాయుడు, కొళ్ళి సురేష్, బొమ్మి లక్ష్మణ్, మర్రాపు యోగేశ్వరరావు, మర్రాపు పైడి నాయుడు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్




సీతంపేట (చైతన్యరథం) అక్టోబర్ 17: ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "అన్నా క్యాంటీన్" సీతంపేట మండలంలో ప్రతీ సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పరిధిలో "అన్నా క్యాంటీన్"ను నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మకజయక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పేదలకు ఉచితంగా అన్నదానం చేస్తున్న శ్రేణులు రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు.

# ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అమరావతి

• పాదయాత్రలో పాల్గొన్న బొరగం శ్రీనివాసులు



కొవ్వూరు (చైతన్యరథం) అక్టోబర్ :17 ఒకే రాష్ట్రం ఒకే రాజధాని నినాదంతో జరుగుతున్న అమరావతి రైతుల పాదయాత్రలో పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు కొవ్వూరు టౌన్ నుండి కాతేరు వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఎన్ని ఆంక్షలు పెట్టీ పాదయాత్ర అడ్డుకోవాలని చూసినా అమరావతికి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు ఉందని, రాష్ట్రానికి ఒకే రాజధాని అమరావతి అని దానిని మార్చటం జగన్ మోహన్ రెడ్డి తరం కాదని తన నిరంకుశమైన ధోరణితో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారనీ రాష్ట్ర ప్రజలు త్వరలోనే వైసిపి పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. వారితో పాటు పాదయాత్రలో ఐటీడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, ఎస్సీ సెల్ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ మానెల్లి బాలు, కుందుల శ్రీనివాస్, ఆలపాటి ఫణి కిషోర్, గద్దె శిదర్, మొగపర్తి పవన్, తెల్లం వెంకటేశ్వరరావు, బొబ్బర ఎలీషా, రసూల్ ఖాన్, మడకం కన్నపరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్పు నీచమైన చర్య : ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం) అక్టోబర్ 17: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టాలనుకోవడం నీచమైన చర్యని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా పెద్దారవీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో దేవరాజు గట్టు గ్రామ సెంటర్ నందు నిరసన దీక్ష చేపట్టారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు పెద్దారవీడు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్లపై మొక్కలు నాటి నిరసన తెలిపిన గుమ్మడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం) అక్టోబర్ 17: అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న చందంగా తయారైంది నియోజకవర్గం పరిధిలోని రోడ్ల పరిస్థితి.. రోడ్ల దుస్థితిపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సాలూరులో రోడ్ల పరిస్థితిని తెలియజేసేలా వినూత్న రీతిలో రోడ్లపై మొక్కలు నాటి నిరసన తెలిపారు. అంతర్గత రోడ్లన్నీ అధ్వానంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై ప్రయాణించాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయని, ప్రజాప్రతినిధులు ఎలాంటి చొరవ చూపకపోవడం దారుణమన్నారు. కనీసం వర్షాకాలం వస్తుందని తెలిసి వాటిని పూడ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడం సరికాదన్నారు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి చిత్తడిగా తయారయ్యాయి. ఈ దారులగుండా నడవాలంటేనే పాదచారులు సైతం నరకయాతన పడుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు రైతులు నష్టపోతే పట్టించుకోరా?

● ఆగ్రహం వ్యక్తం చేసిన జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 17: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులకు భారీ నష్టం జరిగిందని, ఎమ్మెల్యేలు, మంత్రులు రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం అమ్మితే రైతులకు ఇప్పటివరకూ డబ్బులు ఇవ్వలేదని, రైతులు పండించిన పంటని అమ్ముకోవాలంటే వైసీపీ నేతలకు లంచాలు ఇస్తే తప్ప కొనేపరిస్థితి లేదన్నారు. సాక్షిలో మాత్రం రాష్ట్రంలో రైతులు బాగున్నారని రాస్తున్నారని, సాక్షికి ఇచ్చిన ప్రతి యాడ్ అదే నెలలో బిల్లులు ఇస్తున్నారు. రైతులకు ధాన్యం బకాయిలు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేయాలంటే నేడు రైతులు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదని, రైతు ఆత్మహత్యలో దేశంలో రెండవ స్థానం ఏపీదేనన్నారు. లంచం లేనిదే రైతు భరోసా కేంద్రంలో ఏ ఒక్క పని జరగడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతు దోపిడీ కేంద్రాలుగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 19వ తేదీన పల్నాడు జిల్లాలో చంద్రబాబు పర్యటిస్తున్న నేపథ్యంలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. ధారు నాయక్, వినుకొండ నియోజకవర్గ పరిశీలికులు మానుకొండ శివప్రసాద్, హెచ్ ఆర్ డి సభ్యులు వల్లెపు నాగేశ్వర రావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు, పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటా నాయక్, జిల్లా టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి జాస్తీ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్త కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

● టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు యాటగిరి రాంప్రసాద్



కడవ (చైతన్యరథం) అక్టోబర్ 17: బెస్త కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని... మత్స్యకార నేత, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశానుసారం టీడీపీ బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడంలో భాగంగా సోమవారం కడపలో రాష్ట్ర అధ్యక్షులు యాటగిరి రాంప్రసాద్, రాష్ట్ర సభ్యులు వెంకట సుబ్బయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కలిసి డిఆర్వోకి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి ఈ మూడున్నర ఏళ్ల ప్రభుత్వంలో బెస్తల సంక్షేమం, స్వయం ఉపాధి కొరకు ఎలాంటి లబ్ది పొందలేదని... బెస్తల అభివృద్ధికై బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పైసా నిధులు కేటాయించపోవడం బెస్తలపై ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్ధమవుతోందన్నారు. దీంతో బెస్త కార్పొరేషన్ నిర్వీర్యం అయిందని... నిధులు - విధులు లేని కార్పొరేషన్ ఏర్పాటు వల్ల పదవులు పొందిన చైర్మన్, డైరెక్టర్లు ఉత్సవ విగ్రహాలుగా మారారని ఇది ముమ్మాటికీ బెస్త కులస్తులను అవమాన పరచడమేనన్నారు. రాష్ట్రంలో బెస్త కులస్తులకు స్వయం ఉపాధి క్రింద ఆర్ధికంగా ఎదుగుదల కొరకు బీసీ కార్పొరేషన్ ద్వారా, ఆదరణ పథకం ద్వారా పనిముట్లను ఇలా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలతో అన్ని రకాలుగా ఆదుకునేదని, వైసీపీ ప్రభుత్వం బెస్తలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేష్, పిల్లి ఆంజనేయులు, మునేశ్వర్, సాయి,సుబ్బయ్య, రాము, హేమాద్రి, శివ తదితరులు ఉన్నారు.

# తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం) అక్టోబర్ 17: మచిలీపట్నం మండలంలో భారీ వర్షాలతో వేరుశెనగ రైతులు తీవ్రంగా నష్టపోవడానికి కేవలం ప్రభుత్వ వైఫల్యమే కారణమని, తక్షణమే రైతులకు ఎకరానికి రూ.30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. మచిలీపట్నం మండలంలోని గోపువానిపాలెం, మేకవానిపాలెం, కొత్తపూడి, తనిసపూడి, సిరివెళ్లపాలెం, తాళ్లపాలెం, కానూరు గ్రామాల్లో అధిక వర్షాలతో నష్టపోయిన వేరుశెనగ రైతులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అందుబాటులో ఉన్న డిఆర్‌ఓ వెంకటేశ్వరరావుకు వినతి పత్రాలను అందజేశారు. ఈ గ్రామాల్లో 2500 ఎకరాల్లో వేరుశెనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కేవలం ప్రభుత్వం నిర్లక్ష్యంతో మురుగు కాలువల్లో పూడిక తీయక పోవడంతో వర్షం నీరు పొలాలను ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము పూర్తిగా పంటను కోల్పోయామని తిరిగి సాగు చేయాలంటే పెట్టుబడికి అప్పులు కూడా పుట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... కేవలం మురుగు కాలువ వ్యవస్థను బాగు చేయకపోవడం వల్లనే రైతులు పూర్తిగా నష్టపోయారని, తక్షణమే ఎన్యుమరేషన్ నిర్వహించి ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీలో కూడికలు తీయించాలని కోరారు. ఇందుకు డీఆర్వో వెంకటేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానిక అధికారిని ఆదేశించారు. ఇదిలా ఉంటే వర్షపు నీటిలో తమ గ్రామం రోడ్లు మునిగిపోయాయని పోతేపల్లి గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇమిటేషన్ జ్యువలరీ పార్క్‌లోని పరిశ్రమల నుంచి విడుదలవుతున్న రసాయన పదార్థాలతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, రైల్వే ట్రాక్ సమీపంలో ఔట్ లెట్ లేకపోవడంతో చిన్న వర్షానికి తమ గ్రామం మునిగిపోతోందని, తమ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే చిన్నారులు రోడ్డుపై నీళ్లలో నడిచి వెళుతున్నారని పోతేపల్లి గ్రామస్తులు మొర పెట్టుకున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఆర్వో వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మండల టిడిపి అధ్యక్షులు కుంచే నాని, తెలుగు రైతు నాయకులు గోపు సత్యనారాయణ వాలిశెట్టి తిరుమలలో మెండు భానుమూర్తి పోతేపల్లి మాజీ సర్పంచి మధుసూదనరావు కొత్త పూడి మంగినపూడి తాళ్లపాలెం కానూరు సిరివెళ్లపాలెం మేక వారి పాలెం గ్రామాల రైతులు పరింకాయల శివాజీ, పరింకాయల శేఖర్, రాజులపాటి రాధాకృష్ణ , బొల్లా నాగబాబు , కొల్లు శ్రీనివాసరావు బెజవాడ శంకర్రావు, కేసన వాకాలయ్య, గోపు వెంకటరమణ, ఎం గంగాధర్ రావు , వీ ఆదిశేషు, వి సత్యనారాయణ పాల్గొన్నారు

# పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి



కొండపి (చైతన్యరథం) అక్టోబర్ 17: రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పనిచేయాలని ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డోలా బాల వీరాంజనేయస్వామి శ్రేణులు పిలుపునిచ్చారు. సోమవారం సాయి సీతారామ కళ్యాణ మండపం - కొండపి నందు నిర్వహించిన కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే వరకు శ్రేణులు పోరాట సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలన్నారు. జగన్‌రెడ్డి దోపిడీ గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, మాజీ కొండపి ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, నియోజకవర్గంలోని మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు దుర్మార్గం : బికె పార్థసారథి

● పెనుకొండలో టీడీపీ నేతల ఆందోళన



సత్యసాయిజిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 17: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షకు జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇన్‌ఛార్జ్ బికె పార్థసారథి సంఘీభావం తెలిపారు. నియోకవర్గ పేరు కుట్రపూరితంగా తొలగించారని మండిపడ్డారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని, రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక వెంటనే వైఎస్ఆర్ పేరు తొలగించి ఎన్టీఆర్ పేరు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగం నిద్రావస్థలో ఉందా?

● తిరువూరులో శావల దేవదత్ పర్యటన

తిరువూరు (చైతన్యరథం) అక్టోబర్ 17: కొర్లమండ గ్రామ పంచాయితీని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ పర్యటించారు. గ్రామంలో ఉన్న రైతులతో, గ్రామ సమస్యలు, రైతాంగ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పంచాయితీ ఆఫీస్ దగ్గర నుండి వడ్డెర బజార్ వరకు రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది అని గ్రామ ప్రజలు అన్నారు. దానివలన రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉందన్నారు. వ్యవసాయ బోరు బావులకు మీటర్లు పెట్టాలన్న ప్రయత్నం దుర్మార్గం అని, ఇలాంటి చర్యలు రైతుల మెడకు ఉరితాడేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన సమస్య అయిన పెద్ద చెరువు తూము పగిలి, చెరువులో వున్న నీరు వృధా అవుతున్నా, ఈ ప్రభుత్వ యంత్రాంగం నిద్రావస్థలో ఉండటం బాధాకరమన్నారు. వీరారఘవపురం రోడ్ ఏఐబీపీ గ్రాంట్ కింద గత ప్రభుత్వ టీడీపీ హయాంలో మంజూరై ఉండగా ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం దారుణమన్నారు. గ్రామంలో లింక్ అప్ రోడ్లు, దగ్గర దగ్గరగా 5 రోడ్లు, 2,21,000 రూపాయాలు మంజూరు చేయించినా కూడా ఈ ప్రభుత్వం వాటిని రద్దు



చేయించింది. అనంతరం కొర్లమండ గ్రామంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవదత్‌తో పాటు, కట్టా శ్రీను, కవులూరి రాజ, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, తోట శ్రీను, నాగుల చేన్నారావు, కందిమళ్ల రాఘవరావు, వేముల వెంకటేశ్వరరావు, మోటపోతుల సత్యనారాయణ, మోటపోతుల శ్రీను, కందిమళ్ల నాగేశ్వరరావు, కందిమళ్ళ శ్రీను, నూక అశోక్, గొల్లపల్లి వెంకటేశ్వరరావు, మంకెన రాధాకృష్ణ, మంకెన సురేష్, నెక్కళ్ళపు అభి, నెక్కళ్ళపు వంశీ, దమ్మలపాటి సత్యనారాయణ, మంకెన కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన అకాల వర్షాలు

● ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులు: ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం) అక్టోబర్ 17: యడ్లపాడు మండలం, లింగారావుపాలెం, సొలస గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటపొలాలను మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... గడచిన పదిహేను రోజుల నుంచి కురుస్తున్న అతి భారీ వర్షాలతో రాష్ట్రంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. పత్తి పంట కుళ్ళిపోయి ఎకరానికి 10 క్వింటాల దిగుబడి రావాల్సి ఉండగా ఇప్పుడు 5 క్వింటాళ్ల పత్తి పూర్తిగా కుళ్ళిపోయి నాశనం అవ్వడమే కాకుండా మిగతా 5 క్వింటాళ్ల పత్తి కూడా నాసిరకం పత్తి రావడం జరుగుతుంది. మిర్చి పంట వేసిన రైతులు కూడా అకాల వర్షాల కారణంగా తెగుళ్ల బారిన పడి మిర్చి పంటను తీవ్రంగా నష్టపోయారు. పత్తి పంట వేసిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు పాతిక వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చినా వారికి జరిగిన నష్టం తీర్చలేమన్నారు. అలానే మిర్చి పంట వేసిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించినా వారి కష్టాన్ని తీర్చలేము. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పంట నష్టపరిహార అంచనాలు వెంటనే తయారు చేసి త్వరగా రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి నివాసం దాటి బయటకు రాని ముఖ్యమంత్రి బయటకు వచ్చి పంట నష్టపోయిన రైతులను ఓదార్చి వారికి సరైన రీతిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంట నష్టపోయిన రైతులను ఓదార్చి వారికి అండగా నిలబడటానికి మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వ తారీఖున పల్నాడు పర్యటన నిమిత్తం వస్తున్నారని వారికి ఈ విషయాలన్నీ తెలియజేసి ప్రభుత్వం మెడలు వంచేలా పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

# బాదుడే - బాదుడు' చర్యలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు



బద్వేలు (చైతన్యరథం) అక్టోబర్ 17: 'బాదుడే బాదుడు' చర్యలతో పేద,మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారని బద్వేలు నియోజకవర్గ తెదేపా యువనేత రితేష్ రెడ్డి పేర్కొన్నారు. బాదుడే-బాదుడు కార్యక్రమన్ని పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం సాయంత్రం బద్వేల్ మండలం నందిపల్లె గ్రామంలోని ఆంజనేయస్వామి గుడివద్ద నుండి ప్రారంభించి, వనంపుల, కొత్తచెరువు, బాలయపల్లె, కోన సముద్రం, తిప్పనపల్లె పంచాయతీల మీదుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. బాదుడే - బాదుడు కార్యక్రమానికి గ్రామాలలో ప్రజలనుంచి విపరీతమైన స్పందన లభించింది. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యుత్ ఛార్జీల పెంపును తక్షణం వెనక్కి తీసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో రెండుసార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని అయన గుర్తు చేశారు. ప్రతివారం ఛార్జీలు,పన్నులు పెంచడం అలవాటుగా మారిందని వైకాపా ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఇప్పటికే విద్యుత్,చెత్త, ప్రాపర్టీపై పన్నుల భారం వేశారని,పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని రితేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కార్యకర్తలు, నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

● శ్రేణులకు రెడ్డప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపు



రాయచోటి (చైతన్యరథం) అక్టోబర్ 17: గాలివీడు ఆర్.ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న దివంగత నేత మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యకమాన్ని జయప్రదం చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆర్ఆర్ కళాశాలలో మండల, గ్రామ స్థాయి టీడీపీ నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి మండల, గ్రామ స్థాయి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నగారి పేరు మార్చడం జగన్ మూర్ఖత్వం

● ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి : శత్రుచర్ల



కురుపాం(చైతన్యరథం) అక్టోబర్ 17: ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు పేరుతో ఉన్న హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం తీవ్ర విచారకరమని మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. సోమవారం నాడు మండలంలో గల మేరంగి సెంటర్లో నందమూరి తారక రామారావు పేరున ఉన్న హెల్త్ యూనివర్సిటీ పేరును మార్పునకు నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతూ ప్రజలను పట్టిపీడిస్తుందని ఆయన విమర్శించారు. రాబోవు రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు బలరామ స్వామి నాయుడు, రంజిత్ కుమార్, అక్కెన మధుసూదన్ రావు, సత్యం నాయుడు, గురనా శ్రీరామ్ మూర్తి నాయుడు, వెంకటాపుభారతి, కృష్ణబాబు, కళావతి పూర్ణచంద్రరావు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బాలుడు మృతి

● బాధితు కుటుంబానికి న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన కందుల నారాయణరెడ్డి

పొదిలి (చైతన్యరథం) అక్టోబర్ 17 : కొనకనమిట్ల మండలం సిద్దవరం గ్రామానికి చెందిన చిరుగూరి రోహన్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి కరెంట్ షాక్‌తో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. స్పందించిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోమవారం పొదిలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించారు. తదనంతరం తక్షణమే బాధిత దళిత కుటుంబానికి న్యాయం చేయాలని శివాలయం దగ్గర ఉన్న కరెంట్ ఆఫీస్ వద్ద బాధిత కుటుంబ సభ్యులు మరియు తెలుగుదేశం నాయకులతో రోడ్డుపై బైఠాయించారు. దాదాపు రెండు గంటల పైన రోడ్డుపై బైఠాయించి తక్షణమే విద్యుత్ అధికారులు వచ్చి బాలుని కుటుంబానికి న్యాయం చేయాలని లేకపోతే ధర్నా విరమించిన ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. స్పందించిన



పోలీస్ అధికారులు విద్యుత్ అధికారులతో మాట్లాడి రాస్తారోకో ప్రదేశానికి రప్పించారు. తదనంతరం వచ్చిన విద్యుత్ అధికారులు అది కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని స్పష్టంగా హామీ ఇవ్వటంతో రాస్తారోకో ముగించారు. ఈ కార్యక్రమంలో పొదిలి కొనకనమిట్ల మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

● కిడారి శ్రావణ్‌కుమార్ పిలుపు



అరకు (చైతన్యరథం) అక్టోబర్ 17: అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంతాల నాగేశ్వరావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు కమిడి సుబ్బారావు, పార్లమెంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి గారు మాజీ ఎంపీపీ కొర్ర దనేరావు గారు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ గారు %ఖుజుఖుఽ% మాజీ అధ్యక్షుడు కామిడీ బస్కరావు ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర నాగరాజు మాజి సర్పంచ్ పంగి ఆనంద్ రావు గారు స్థానిక ఎంపీటీసీ మరియు ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2024లో గన్నవరంలో టీడీపీ జెండా ఎగరవేస్తాం

● బచ్చుల అర్జునుడు వెల్లడి





గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 17: ఉంగుటూరు మండలం మానికొండ గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " తెలుగుదేశం పార్టీ గ్రామ చైతన్య కార్యక్రమం " నిర్వహించారు. ఈ గ్రామ చైతన్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి సభ్యుడు మరియు టీడీపి ఇంఛార్జి బచ్చుల అర్జునుడు... గ్రామాలలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ మరియు బి.ఎల్.ఎ.లు పాల్గొనాలని కోరారు. క్లస్టర్, యూనిట్ మరియు బిఎల్ఎలు గ్రామ కమిటీ సభ్యులతో కలిసి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని కోరారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీలు తెలుగు యువత, తెలుగు రైతు మరియు తెలుగు మహిళ కమిటీలలో అధ్యక్ష కార్యదర్శులను నియమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అళ్ల హనూక్ గ్రామ అధ్యక్షులు ఎడ్లపల్లి సాయిబాబు, ఉపాధ్యక్షులు బెజవాడ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వై పార్వతీశ్వరరావు, ఆరికట్ల రవికుమార్ గోవర్ధన్‌రావు, బసవ రావు దేవేంద్ర రాజ్ కుమార్, ప్రకాష్, షేక్ దాదా, షేక్ రహీమ్, షేక్ రసూల్, బిడుగు కిషోర్, శ్రీహరి, ఇందుపల్లి, చంటి, కట్టా నాంచారయ్య, అనిల్, గ్రామన చింతయా గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వ రోజు ఉల్లాసంగా సాగిన జ్యోతుల నవీన్ పాదయాత్ర



జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 17: తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ 10వ రోజు పాదయాత్ర గండేపల్లి మండలం, సింగరంపాలెం నుండి కె.గోపాలపురం మీదుగా ఎన్.టి రాజాపురం చేరుకున్నారు. ఎన్.టి రాజాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంటిపూడి సత్యనారాయణ ఇంటివద్ద (నైట్ హాల్ట్ ) రాత్రికి బస చేశారు. 11వ రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎన్.టి రాజాపురం గ్రామం నుండి మల్లేపల్లి, సుబ్బయ్యమ్మపేట గ్రామాలు మీదుగా పాదయాత్ర చేస్తూ ఉప్పలపాడు గ్రామం చేరుకుంటారు.


మీరు సూపర్ ఫేక్
గాళ్ళు రా బాబు
2016లోనే ఈ మహిళ
3 రాజధానులకు
మద్దతు పలికిందట
YSR Congress Party
@YSRCParty
#AndhraNeeds3Capitals
#ANDHRANEEDS3CAPITALS
నేను ఒక
మహిళా రైతుని
నేను
మూడు రాజధానులకు
మద్దతు ఇస్తున్నాను
YSR Congress Party
@YSRCParty
10:08 am · 15 Oct 2022 · Twitter for Android
flickr
Explore
Prints
Get Pro
Taken on August 18, 2016
All rights reserved
ICRISAT
+ Follow
A women farmer Rameswari Devi in her groundnut fields in Devanakonda village, Kurnool district, Andhra Pradesh, India
FAKE
REAL


చంద్రబాబు గారు
రూ.64 వేల కోట్లతో
నిర్మాణం చేపట్టి,
ప్రాధాన్యతా క్రమంలో
23 సాగునీటి ప్రాజెక్టులను
పూర్తి చేశారు.
7లక్షల
ఎకరాల
భూముల్ని కొత్తగా
సాగులోకి
తీసుకొచ్చారు.
జగన్ రెడ్డి
వచ్చాక
రాష్ట్రంలో
ఒక్క ఎకరాకైనా
కొత్తగా
నీరందించాడా?
?


ఏమిటీ
అధర్మం
ధర్మాన?
71.29 ఎకరాల
మాజీ సైనికుల భూమి
కొట్టేయడం
అన్యాయం కాదా!
ఇదేనా మీరు
ఉత్తరాంధ్రకు
చేస్తున్న మేలు?
ఇది ధర్మాన గారి
ఇది ధర్మాన గారి దోపిడీ
మాజీ సైనికుల పేరుతో విశాఖ శివార్లలో
కేటాయించిన 71.29 ఎకరాలు హస్తగతం